తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
1 ఆగస్టు 2026
పేజీలు - 8



# పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇకలేరు





## అశ్రు నయనాల మధ్య అంతిమ వీడుకోలు...

- యశోద ఆసుపత్రిలో తుది శ్వాస విడిచిన పెద్ది..
- శోకసముద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా..
- కన్నీటి వీడ్కోలు పలికిన నాయకులు, అభిమానులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు..

తెలంగాణ ఉద్యమ కారుడు బిఆరెస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందారని వార్త శుక్రవారం తెల్లవారుజామున వరంగల్ జిల్లా ప్రజలకు తెలియడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి శోకసముద్రంలో మునిగింది. ఈనెల 26 ఉదయం గుండె సంబంధిత సమస్యలతో యశోద హాస్పటల్ చేరిన పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున అర్ధరాత్రి 12 గంటల 51 నిమిషాలకు మృతిచెందారు. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు.

*- వరంగల్ ప్రతినిధి /నర్సంపేట, జూలై 31 (జనంసాక్షి):*

వార్త మెయిన్ 1లో

# గోదావరిలో విద్యుత్ పునరుద్ధరణ

**పడవ సహాయంతో అత్యవసర పునరుద్ధరణ చేపట్టిన టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు**







**ములుగు ప్రతినిధి, జూలై30 (జనం సాక్షి):** గోదావరి నదిలో బ్యాక్‌వాటర్ భారీగా పెరగడంతో వాజేడు మండల పరిధిలోని 11 కేవీ గుమ్మడిదొడ్డి ఫీడర్ కింద ఉన్న ఏరియల్ బంచ్డ్ లైన్ (ఎజిఎల్) పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు (డిటిఆర్ లు) నీట మునిగిపోయాయి.ఈ పరిస్థితుల నేపథ్యంలో టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు వెంటనే అప్రమత్తమై,ములుగు సూపరింటెండింగ్ ఇంజనీర్ పర్యవేక్షణలో, ఏటూరునాగారం డివిజన్ డివిజనల్ ఇంజనీర్ ఆధ్వర్యంలో,వాజేడు అసిస్టెంట్ ఇంజనీర్ మరియు ముగ్గురు సిబ్బంది పడవ సహాయంతో నీట మునిగిన ప్రాంతాలకు చేరుకుని అత్యవసర చర్యలు చేపట్టారు.భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నీటిలో మునిగిన 14 ఏజీఎల్ డీటీఆర్‌లను విద్యుత్ వ్యవస్థ నుంచి వేరు (డిస్‌కనెక్ట్) చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా విద్యుత్ సరఫరాను విజయవంతంగా పునరుద్ధరించారు.దీంతో ధూలాపురం, సుందరయ్య కాలనీ, గుమ్మడిదొడ్డి, ఇప్పగూడెం, చీకుపల్లి, పెద్ద గొల్లగూడెం, చెరుకూరు, శ్రీరాచ నగర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా తిరిగి పునరుద్ధరించబడింది.వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు.ప్రజలు నీటిలో మునిగిన విద్యుత్ స్తంభాలు,తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ఏవైనా విద్యుత్ సంబంధిత అత్యవసర సమస్యలు గమనించిన వెంటనే టీజీఎన్‌పీడీసీఎల్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల వల్ల ఆస్తి ప్రాణనష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి

- రైతులు పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**మావల ఆగస్టు 01( జనం సాక్షి):** భారీ వర్షాల వల్ల ఆస్తి ప్రాణనష్టాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశము లో అదిలాబాద్ ,నిర్మల్ జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రాజెక్టుల పరిస్థితి, పంటల సాగు, ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాల్లో భారీ వర్షాల వలన ప్రాజెక్టుల నీటి నిల్వలు, ఇన్‌ఫ్లో–ఔట్‌ఫ్లో పరిస్థితులు, దెబ్బతిన్న రహదారులు, వంతెనల వివరాలను అధికారులను అడిగి ,సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రహదారులు, వంతెనలు దెబ్బతిన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టులకు వస్తున్న ఇన్‌ఫ్లోను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మేరకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులకు పంట మార్పిడి విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి పంటకు బదులుగా ఆయిల్‌పామ్, కంది, నువ్వులు, పత్తి తదితర ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. కొత్త పంటల సాగుకు అవసరమైన విత్తనాల సరఫరాకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొంటూ రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించేల అవగాహన కల్పించాలన్నారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, మిగతా 15లో..

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**కాసిపేట జులై 31 (జనం సాక్షి )** నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు దేవాపూర్ ఎస్సై గంగారం తెలిపారు.దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగులగూడ గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. 30 బైక్‌లను, 5 ఆటోలను తనిఖీ చేసి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు. ఎస్సై గంగారం మాట్లాడుతూ,సైబర్ మోసాలు మరియు సోషల్ మీడియా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఫేక్ కాల్స్,ఫిషింగ్ సందేశాలు,సోషల్ మీడియా మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,హెల్మెట్ ధరించడం,సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని,మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 సేవలను వినియోగించాలని తెలిపారు.గంజాయి మరియు మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని,గంజాయి మరియు డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి మరియు సమాజానికి హానికరమని వివరించారు. యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.ప్రస్తుతం స్వీయరక్షణ మరియు నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు.గ్రామాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో అలాగే ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను తగ్గించవచ్చని, వివరించారు. పోలీసులు ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడం మరియు నేరాలను నివారించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గంగారం మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## మండల స్పెషల్ అధికారి ఎంపీడీఓ



**నెరడిగొండ జూలై30 (జనంసాక్షి):** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున సర్పంచులు,మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల స్పెషల్ అధికారి రవీందర్ అధ్యక్షత వహించగా, ఎంపీడీవో జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సర్పంచులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడంతో పాటు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచులకు సూచించారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఆయా గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా విద్య వైద్య విద్యుత్ తాగునీటి సమస్యలు,వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాల సరఫరా,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,ఉపాధి హామీ పథకం పనులు, ఉద్యానవన శాఖ (హార్టికల్చర్) పథకాల అమలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు సర్పంచులు అడిగిన ప్రశ్నలకు వివరంగా సమాధానాలు ఇచ్చారు. మండల స్పెషల్ అధికారి, ఎంపీడీఓలు మాట్లాడుతూ గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు,అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే సిద్ధం చేసి అమలు దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామాల్లో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్లు తడి పొడి చెత్తను వేరుచేసి జీపీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కుమారి గ్రామ పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్ హౌసింగ్ డిఈ రమేష్ తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాఖల కార్యాచరణ ప్రణాళికలను సమర్పించి సమన్వయంతో పనిచేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ ప్రతినిధి, జూలై 31 (జనం సాక్షి) :2026--27 ఆర్థిక సంవత్సరానికి గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు జిడిపిడి.బిపిడిపి. డిపిడిపి సమగ్రంగా పటిష్ట ప్రణాళికలను రూపొందించి నిర్ణీత గడువులోగా సమర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ప్రణాళికల రూపకల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్వ శిక్షా అభియాన్, వ్యవసాయ, సంక్షేమ, వైద్యారోగ్య, విద్యుత్, గ్రామీణాభివృద్ధి (డీఆర్‌డీఓ), మత్స్య, అటవీ, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, విద్య, రెవెన్యూ తదితర శాఖలు తమ 2026--27 కార్యాచరణ ప్రణాళికలు, అమలులో ఉన్న పథకాలు, ప్రతిపాదిత పనులు, అందుబాటులో ఉన్న వనరులు, లబ్ధిదారుల వివరాలు, నిధుల వినియోగం తదితర సమాచారాన్ని సమగ్రంగా సిద్ధం చేసి జీపీడీపీ ప్రణాళికల్లో పొందుపరచాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల జిల్లా, మండల,గ్రామ స్థాయి అధికారులు గ్రామసభలు, మండల స్థాయి సమావేశాల్లో తప్పనిసరిగా పాల్గొని ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని, శాఖల మధ్య సమన్వయంతో గ్రామాభివృద్ధికి ఉపయోగపడే కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వోశ్రీనివాస్, వివిధశాఖ లఅధికారులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై గ్రామస్తులకు అవగాహన..



**నెరడిగొండ జులై31(జనంసాక్షి):** పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున వాగ్దరి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు పౌర హక్కులు, ప్రభుత్వ సేవలు, చట్టపరమైన రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు ఆర్ఐ జిపిఓ సాయిరాం,రాజారామ్‌లు మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటు వాటిని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికీ సమాన హక్కు ఉందని,ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులను సంప్రదించి చట్టబద్ధంగా పరిష్కారం పొందాలని తెలిపారు.ప్రజల్లో చట్టాలపై అవగాహన పెరగడం ద్వారా సమాజంలో సమానత్వం, న్యాయం,సామరస్యం మరింత బలపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాధవ్ విజయ్ కుమార్ ఉప సర్పంచ్ సోయం లక్ష్మన్ నాయక్ గణేష్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# శాకంబరి అలంకారంలో మహంకాళి అమ్మవారు

## పూజలు నిర్వహించిన భద్రకాళి మహిళా సంక్షేమ మండలి



**వరంగల్ ఈస్ట్, జూలై 31 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగసాయిపేట భద్రకాళి మహిళా సంక్షేమ మండలి ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారికి శాకంబరి అలంకరణను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ప్రతి ఏటా మహంకాళి అమ్మవారికి ఈ విధంగా కూరగాయలు ఆకుకూరలతో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి అధ్యక్షురాలు పోతు రమాదేవి, గజ్జి రమాదేవి, చిట్ల సంధ్యారాణి, కవటి రమాదేవి, పిట్టల మంజుల, కుసుమ కవిత, బైరిశెట్టి కవిత, బజ్జూరి జయగౌరి, గాదె రమాదేవి, మిట్టపెల్లి రమాదేవి, మాటేటి శారద, తిరునగరి గీత, పోతు ధనలక్ష్మి, పంగ అనూష, సకినాల సునీత, కౌటం సరస్వతి, బంగారి సుమలత, చిమ్మని భార్గవి, గడదాసు రమాదేవి, బక్కి భాగ్యలక్ష్మి, మిట్టపెల్లి సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

# మంచి నాయకుడిని కోల్పోయాం

## పెద్ది సుదర్శన్ రెడ్డికి బీఆర్ఎస్ శ్రేణుల ఘన నివాళి



**దేవరుప్పుల, జూలై 31 (జనం సాక్షి)** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల దేవరుప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. దేవరుప్పుల చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి మండల అధ్యక్షుడు తీగల దయాకర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ మాట్లాడుతూ.. పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమకారుడని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి లాంటి ప్రజా నాయకుడి మరణం బీఆర్ఎస్ కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బస్వా మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న సర్పంచ్ లు మైదం జోగేశ్వర్ చింత రవి బీఆర్ఎస్ మండల నాయకులు కోతి ప్రవీణ్ జోగు సోమనర్సయ్య, తోటకూరి కిష్టయ్య లోడంగి వెంకటేశ్వర్లు బాష్పాక సాయిలు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్



**దేవరుప్పుల, జూలై 31 (జనం సాక్షి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సభను ఆగస్టు 1న నిర్మాల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ తెలిపారు. వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాచం కృష్ణమూర్తి పీడిత ప్రజల పక్షాన నిలిచి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటి వెంకట్ రెడ్డి, కాసర్ల యాదిరెడ్డి, పయ్యావుల బిక్షపతి, మేడే కృష్ణ, కొప్పుల ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, ఐలాపురం నరసమ్మ, కుల్సోతు మాలు, రెడ్డి రాజుల నారాయణ, జాటోతు శ్రీను, చింత మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



### అల్లం రవీందర్

**చిట్యాల, జులై 31(జనం సాక్షి ):**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా పనిచేసిన ఉద్యమ ంవీరుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణ సమాజానికి, బీఆర్ఎస్ పార్టీకి, ఉద్యమ సహచరులకు తీరని లోటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన నివాళి కార్యక్రమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు, ప్రజల పట్ల చూపిన అంకితభావం, పార్టీ బలోపేతానికి అందించిన నాయకత్వం చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాట పటిమ, ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల యువజన అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు బైరం భద్రయ్య, బుర్ర రఘు గౌడ్, జెట్టి కుమార్, లాండే శివాజీ, చిదిరాల కోటి, మేడిపల్లి శ్రీనివాస్, మర్రి నరేష్, మూసాపురి రవీందర్, చేరి రవీందర్, తాటిపల్లి శ్రీనివాస్, ఏలేటి రాజు, మూసాపురి రమేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంత ప్రజలకు

## వైద్య సేవలు అందించేందుకు హెల్త్ ఏటీఎంను ప్రారంభించిన ఐటీ మంత్రి

### శిథిలావస్థలో ఉన్న సామాజిక ఆసుపత్రిని పునర్నిర్మిస్తాం

**మహదేవపూర్ :జూలై 31 (జనం సాక్షి) :** మహదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో ఐడిబిఐ సహకారంతో ఎంఎన్జే ఆసుపత్రి హైదరాబాద్ ఓమెగా ఆసుపత్రి కరీంనగర్ వైద్య సిబ్బంది చే ఉచిత క్యాన్సర్ కంటి నిర్ధారణ పరీక్షలు వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఐటి శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదిగా ప్రారంబించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు మా నాన్నగారి సహోదరైన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మేనత్త సువర్ణ వనమాల (తాయి ) శుక్రవారం ద్వాదశదిన కర్మ సందర్భంగా జ్ఞాపకార్థంకోసంమహదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో ఓ మైగా హెల్త్ ఏటీఎం ను ప్రారంభించడం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.ఈ సందర్భంగా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం మాట్లాడుతూ.మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని శిథిలావస్తులు ఉన్న మహదేవపూర్ సామాజిక ఆసుపత్రిని పునర్నిర్మిస్తామని ఐటి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అలాగే ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యంగా మహిళలు క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా రాష్ట్రవ్యాప్తంగా సర్వికల్ పరీక్షలు నిర్వహణకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పేదలకు ఉపయోగపడాలని దాని ద్వారా వారు ఆర్థికంగా చితికి పోకుండా అందులోనే వ్యాధిని గుర్తించి వ్యాధి అంతు చూడాలని వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పెరిమీటర్ హెల్త్ ఎటిఎం ఇటువంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు హెల్త్ ఏటీఎం ద్వారా 64 రకాల వైద్య పరీక్షలను వేగంగా నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు. హెల్త్ ఏటీఎం ద్వారా నిర్వహించిన పరీక్షలకు కార్డు ఇస్తారని తద్వారా ఐదు సంవత్సరాలు వరకు రిపోర్ట్స్ భద్రంగా ఉంటాయని అన్నారు. అలాగే కంటి పరీక్షల కోసం ప్రత్యేక యంత్రం గుండెకు సంబంధించిన సమస్యలను గుర్తించేందుకు ఈసీజీ యంత్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మహిళలను సర్వైర్కల్ క్యాన్సర్ నుంచి రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకునే వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే వైద్య సేవలు పొందడానికి అవకాశం ఉంటుందని సూచించారు .రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం విద్యా రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు



తీసుకుంటున్నామని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునిక వసతులతో పునర్నిర్మించి ప్రజలకు మరింత మెరుగైన వైద్య వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లుడించారు. ప్రజల సౌకర్యార్థంకోసం వచ్చేఆగస్టు 4న ఎం ఎన్ జే ఆసుపత్రి ఆధ్వర్యంలో మరో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒకరు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించే ఆరోగ్య పరీక్షలు చేపించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కాటారం డివిజన్ పరిధిలో 680 మందికి హైదరాబాదులో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి వారికిచూపుప్రసాదించినట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి నియోజక వర్గ వ్యాప్తంగా 45 వేల మందికి కంటి చికిత్సలు చేపించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం వైద్య క్యాంపులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని మంత్రి అభినందించారు, వైద్యులను శాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితప్రకాష్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్ మధుసూదన్,ఆసుపత్రులకు సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్ , జిల్లా గ్రంధాలయ సమస్థ చైర్మన్ కోట రాజబాబు, విబిజి రాంజీ రాష్ట్ర సభ్యుడు దండు రమేష్, కాటారం ఆర్డిఓ రవీందర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో రవీంద్రనాథ్, అంకాలాజిస్ట్. డాక్టర్ సంతోష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హాశీనాభాను. అక్బర్ ఖాన్. కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య. పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. ఐడిబిఐ మేనేజర్ చంద్రమౌళీశ్వర రెడ్డి. పలు గ్రామాల సర్పంచులు. మహిళలు పాల్గొన్నారు.

# ఆఫీసు తెరిచారు.. సమయానికి రావడం మరిచారు



**శాయంపేట, జూలై 31 (జనం సాక్షి)**శాయంపేట మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆఫీసును అటెండర్ సమయానికి తెరిచిన, ఉదయం 10 గంటలకు రావాల్సిన ఉపాధి హామీ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉదయం 11:30 అయినా కూడా ఎవరు రాక సీట్లు వేలవెల బోతున్నాయి. ఎంపీడీవో ఆఫీస్ కు కూతవేటు దూరంలో ఉన్న అధికారులు మాత్రం ఎలాంటి భయం లేకుండా సమయపాలన పాటించడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో వారికి ఇష్టం వచ్చిన సమయంలో వచ్చి పోతున్నట్టు తెలుస్తున్నది. ఇదే విషయమై ఏపీవో ను వివరణ కోరగా గత కొన్ని నెలలుగా ఉపాధి హామీ అధికారులకు జీతాలు రాకపో వడంతో రాష్ట్రం లోని ఉపాధి హామీ ఉద్యోగు లందరూ జులై 31 నుండి పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపడుతున్నాము అందువల్లనే ఈరోజు అధికారులు ,కంప్యూటర్ ఆపరేటర్లు ఆలస్యంగా రావచ్చు అని సమాధానం చెబుతున్నారు



# మున్సిపల్ సిబ్బందికి రెయిన్ కోట్‌ల పంపిణీ



**పరకాల, జులై 31, (జనం సాక్షి):** పరకాల మున్సిపల్ పరిధిలో పనిచేసే వివిధ మున్సిపల్ సిబ్బందికి వర్షాకాలం నేపథ్యంలో ఇబ్బంది కలగకుండా ఉండడానికి రెయిన్ కోట్ లను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునిల్ కుమార్.ఇట్టి పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్,ఏఈ ప్రవీణ్,శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి వారితో పాటుగా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే



**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 31 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని పల్ల గుట్ట క్రాస్ రోడ్ లో గల సాంఘిక సంక్షేమ గురుకు ల పాఠశాల ఆవరణలో డిగ్రీ కళాశాల నిర్మాణాని కి5 ఎకరాల భూమిని కేటాయిస్తూ సంబంధిత అలాట్ మెంట్ కాపీని మాజీ ఉప ముఖ్యవ ంంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి హైద రాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న డిగ్రీ కళాశాల నిర్మాణానికి మార్గం సుగమం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందు కు గురుకుల పాఠశాలలు, కస్తూరిభా గాంధీ పాఠశాలలు, మాడల్ స్కూల్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్తో పాటు డిగ్రీ కళాశాల కూడా అతి త్వరలోనే స్వంత భవనంలో అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల తో కూడిన విద్యను అందించడంతో పాటు రాను న్న రోజులల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని విద్యా హబ్ తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెద్దికి ఘన నివాళి



**చెన్నారావుపేట, జూలై 31 ( జనం సాక్షి):** చెన్నారావుపేట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతికి చెన్నారావుపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు సిద్ధ ఉపేందర్, ముఖ్య సలహాదారులు మహమ్మద్ భాష, గుర్రం బిక్షపతి, ఉపాధ్యక్షులు కరెడ్ల శివ, ప్రధాన కార్యదర్శి అంద్ర చిన్నయ్య, కార్యదర్శి ఎనగందుల అయిల్ రెడ్డి, క్యాషియర్ ఉప్పుల రాజకుమార్, సహాయ కార్యదర్శి ననుమాస గవాస్కర్, జాయింట్ సెక్రెటరీ బత్తిని కుమారస్వామి, సభ్యులు తాళ్లపల్లి రమేష్ వనపర్తి అనిల్ కేశపాక రమేష్ మంచిక కరుణాకర్ గుంతోజు శ్రీనివాస చారి, అల్లాడి యాకయ్య, ముదురుకోళ్ల బిక్షపతి, గాండ్ల రాజేందర్, మాచర్ల ఎల్ల గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

- జ్వరాలతో ఆసుపత్రులకు పెరుగుతున్న రోగుల రద్దీ...
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన...



**రామకృష్ణాపూర్, జూలై 31 (జనంసాక్షి):** ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి వర్షాలతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం, మురుగునీరు రోడ్లపైకి రావడం, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడంతో దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు జ్వరం, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్, విరేచనాలు, వాంతులు, డెంగ్యూ, మలేరియా అనుమానిత లక్షణాలతో వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కలుషిత నీరు, అపరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని, బయట ఆహారాన్ని వీలైనంత వరకు నివారించాలని సూచిస్తున్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కూలర్లు, నీటి ట్యాంకులు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. దోమల నివారణకు దోమతెరలు, పూర్తి చేతుల దుస్తులు ఉపయోగించడం మంచిదని సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు మరింత ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు. నిల్వ నీటిని తొలగించడం, మురుగు కాల్వలను శుభ్రం చేయడం, ఫాగింగ్, బ్లీచింగ్, క్లోరినేషన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### జాగ్రత్తలివే

మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలి.
ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండనివ్వకూడదు.
జ్వరం, దగ్గు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.
వైద్యుల సూచన లేకుండా స్వయంగా మందులు వాడకూడదు.
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమల నివారణ చర్యలు చేపట్టాలి.
వర్షాకాలంలో నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

# భారీ వర్షానికి పశువుల పాక కుప్పకూలింది

### ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బాధితుల విజ్ఞప్తి



**నెరడిగొండ జులై31(జనంసాక్షి):** రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని కుంటాల బి గ్రామానికి చెందిన ఆత్రం గంగారాం వారి పశువుల పాక కుప్పకూలింది. ఘటన జరిగిన సమయంలో పాకలో పశువులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే పశువుల పాక పూర్తిగా ధ్వంసం కావడంతో గంగారాం కుటుంబానికి ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. భారీ వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండి బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేందుకు చర్యలు

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జులై (జనంసాక్షి ):** సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో ఒకే భవనంలో కొనసాగుతున్న ఎస్.సి., బి.సి. వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించి స్టోర్ రూమ్, వంటగది, విద్యార్థులు నివసిస్తున్న గదులు, స్నానపు గదులు, మరుగుదొడ్లు, ఇతర పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, ఆహార ఏర్పాట్లు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటగది, స్లాబ్ ఉన్న గదులలో వర్షపు నీరు చేరుతున్న విషయాన్ని గమనించిన వెంటనే తగిన చర్యలు చేపట్టి వర్షపు నీరు లోపలికి రాకుండా అవసరమైన మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. ఒకే భవనంలో 2 వసతి గృహాలు కొనసాగడం వలన విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామంలో అనువైన అద్దె భవనాన్ని గుర్తించి బి. సి. వసతి గృహాన్ని అక్కడికి తరలించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విశాలమైన గదులు, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సౌకర్యాలు ఉన్న భవనాన్ని ఎంపిక చేయాలని సూచించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పసతి గుహాలలో చదువుతున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనం విద్యార్థుల అవసరాలకు పూర్తిస్థాయిలో అనుకూలంగా లేని నేపథ్యంలో ఎస్.సి., బి.సి. వసతి గృహాలకు ప్రత్యేకంగా నూతన భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రామ్‌లాల్, బి.సి. వసతి గృహ సంక్షేమ అధికారి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు కుప్పకూలిన వికలాంగుడి ఇల్లు

- ఇంట్లో ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రమాదం
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు.





**కెరమెరి, జూలై31(జనంసాక్షి)** కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామపంచాయతీలో కురిసిన భారీ వర్షాలకు తుమ్మగూడ గ్రామానికి చెందిన ధారావత్ తిరుపతి వికలాంగుడు. ఇల్లు గురువారం రాత్రి కుప్ప కూలింది. అదృష్టవశాస్తు ఇంట్లో వికలాంగుడు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కొన్నేళ్ల క్రితం బాధితుడి తల్లిదండ్రులు మృత్యువాత పడగా అనాధగా మారిన తిరుపతి ఒక్కడే ఇంట్లో ఉంటున్నాడు. నడవలేని స్థితిలో తనకు ఉన్న ఇల్లు కాస్త వర్షాలకు కుప్పకూలడంతో కన్నీటి పర్యంతమవుతున్నాడు. విషయం తెలుసుకున్న జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ బాధితుడినీ స్వయంగా కలిసి ఓదార్చారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. జరిగిన ఘటనను రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు. ప్రభుత్వం స్పందించి బాధితుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్‌ల కార్యవర్గం ఎన్నిక



**ఖానాపూర్ జూలై 31 (జనం సాక్షి)** మండల ఫోటో గ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా గుగ్గిళ్ళ ఎల్లయ్య, అధ్యక్షుడిగా గోపి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా దొనకంటి శ్రీను, కోశాధికారిగా నర్రా మహేందర్, ఉపాధ్యక్షుడిగా బట్టు వరుణ్, సంయుక్త కార్యదర్శిగా విమల్, సహాయ కార్యదర్శిగా ఫణీంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సొల్లు నవీన్, కుటుంబ భరోసా ఇన్చార్జిగా ఎలిగేటి మల్లేష్, కోర్ కమిటీ అధ్యక్షుడిగా కాశవేణి నాగరాజు, కోర్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్, కోర్ కమిటీ ఉపాధ్యక్షుడిగా దాసరి లక్ష్మణ్, ముఖ్య సలహాదారులుగా గౌరీకర్ రాజు, పులి శ్రీనివాస్, పత్రి రమేష్ లు ఎన్నికయ్యారు. కాగా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వంశీ, ఉపాధ్యక్షుడు పెద్ది నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఈసారపు నవీన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి, కుటుంబ భరోసా ఇన్చార్జి గంగాధర్, శ్రీకాంత్, సాయిరాజ్, సల్ల సతీష్, తదితరులు ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కడెం ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ భూవేష్ మిశ్రా

**కడెం: జులై 31(జనం సాక్షి)** జిల్లాలో గత నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టును ఆకస్మికంగా సందర్శించిన ఆయన పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం, ప్రస్తుత నీటి నిల్వ, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ప్రాజెక్టు దిగువ ప్రాంత గ్రామాల ప్రజలకు నీటి విడుదలకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే అందించి అప్రమత్తం చేయాలని, ప్రాజెక్టు గేట్లు, నీటి ప్రవాహ ప్రాంతాలు, ఇతర ప్రమాదకర ప్రాంతాల్లోకి అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.



భవిష్యత్ అవసరాలు, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టులో నీటి నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పర్యటనలో నీటిపారుదల శాఖ అదిలాబాద్ సీఈ జగదీశ్వర్, నిర్మల్ ఎస్ఈ రాజేంద్ర ప్రసాద్, కడెం ప్రాజెక్టు ఈఈ ప్రవీణ్ కుమార్, డీఈ వీరన్న, కడెం తహశీల్దార్ ఖాజా మొయినుద్దీన్. ఎస్సై సాయి కిరణ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వం తీసుకోవాలి

### పుల్ల మల్లయ్య



**చిట్యాల, జులై 30( జనం సాక్షి):**మండల కేంద్రంలో ని వెంకటరావుపల్లి సి లో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు పుల్ల సుమన్ అధ్యక్షతన శుక్రవారం సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య విచ్చేసి మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల వారు అందరూ కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వం తీసుకోవాలని అలాగే ఆ మహనీయుని ఆశయాలు కొనసాగించుటకు కృషి చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోని ప్రజలందరికి హక్కులు, రిజర్వేషన్లు,భారత రాజ్యాంగంలో కల్పించి అందరికీ అందించారన్నారు. అలాగే అందరికి సమాన న్యాయం జరిగేలా చేశాడన్నారు. కుల మతాలకు అతీతంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ప్రపంచ మేధావి అయినా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గ్రామాల్లో కొనసాగించుటకు సంఘం సభ్యత్వాలు తీసుకోవాలన్నారు. దళిత బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల వారు అందరూ భారత రాజ్యాంగాన్ని ,హక్కులను ,రిజర్వేషన్లను , ఓటు హక్కు ను కాపాడుకోవాల న్నారు . అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ జేబీ రాజు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ ఆవిలయ్య రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సభ్యత్వాలు తీసుకోవడం జరుగుతుంది.అలాగే సంఘము ఆవిర్భవించి 50 సంవత్సరాలు అయినందున 50వ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు దబ్బేట రమేష్,గ్రామ నాయకులు పుల్ల రమేష్, పుల్ల సతీష్, పుల్ల శ్రీకాంత్, పుల్ల ప్రవీణ్,గిన్నారపు పోషాలు, అలూరి సమ్మయ్య పుల్ల సారయ్య,మున్న,వసంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి : ప్రిన్సిపాల్ కె. వీరస్వామి




**తొర్రూరు/నెల్లికుదురు , జులై 31 (జనం సాక్షి):** యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి, డ్రగ్స్ రహిత సమాజం కోసం తోడ్పడాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ప్రిన్సిపాల్ కె. వీరస్వామి అన్నారు. శుక్రవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు లో యాంటీ డ్రగ్స్ అవగాహన సమావేశం ఎన్ఎస్ఎస్ యూనిట్--1 మరియు యూనిట్--2 ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, మాదకద్రవ్యాల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, విద్య, ఆరోగ్యం, మంచి విలువలతో కూడిన జీవితాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. అనుమానాస్పద డ్రగ్స్ కార్యకలాపాల గురించి సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన జీవితానికి అవును చెప్పండి" అనే సందేశాన్ని సమాజానికి చేరవేశారు. అనంతరం వాలంటీర్ల చేత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు మర్సకట్ల అనిల్ కుమార్, పెద్దూరి వెంకటేశ్వర్లు,కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, ప్రకాష్ బాబు, కవిరాజు, మహేందర్, యాకన్న , సుభాష్, పోలీస్ సిబ్బంది భరత్, యాకయ్య వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్‌పై హెచ్చరిక: శ్యాంసుందర్ సి.ఐ



**కాజీపేట జూలై:31 (జనం సాక్షి)**నేతాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం రోజున "మాదకద్రవ్యాల నిరోధం, సైబర్ నేరాలు మరియు ర్యాగింగ్ నిర్మూలన" పై ప్రత్యేక అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ (జ×) శ్యామ్ సుందర్ మరియు బృందం హాజరై విద్యార్థులకు పలు కీలకమైన విషయాలపై దిశానిర్దేశం చేశారు. యువత తమ ఉజ్వలమైన భవిష్యత్తును డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడి నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ రవాణా మరియు వినియోగం చట్టరీత్యా నేరమని, దీనికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు, ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్లైన్ మోసాలు పెరుగుతున్నాయని. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని లింక్లను క్లిక్ చేయకూడదని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు లేదా బ్యాంకు వివరాలు పంచుకోవద్దని అవగాహన కల్పించారు.కళాశాలల్లో ర్యాగింగ్కు తావులేదని, జూనియర్ విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే చట్టపరంగా కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సీనియర్లు, జూనియర్లు కలిసికట్టుగా ఒకరికొకరు సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ రాకేష్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ బాబూరావు విద్యార్థుల భద్రత, వారి ఉజ్వల భవిష్యత్తు తమ మొదటి ప్రాధాన్యత అని, క్యాంపస్లో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీస్ యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# పాము కాటు బాధితుని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్



**మల్హర్,జూలై31( జనం సాక్షి)**మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) శుక్రవారం తాడిచర్ల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పాము కాటుకు గురై పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న పెద్దతూండ్ల గ్రామానికి చెందిన తాళ్ల రాజిరెడ్డిని ఆయన పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అందించిన ప్రథమ చికిత్స వివరాలను వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ ను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని, పాము, తేలు తదితర విష కీటకాలు కుట్టినప్పుడు అవసరమయ్యే అత్యవసర మందులను పీహెచ్‌సీలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల వెంకటస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య




**హనుమకొండ ప్రతినిధి జులై 31 (జనం సాక్షి) :**ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాల సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతను గురించి ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని హనుమకొండ జిల్లా డిఎం హెచ్వో డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి 6 నెలలు బిడ్డ కు తల్లి పాలను మాత్రమే తాగిశీచాలని, కాన్పు అయిన మొదటి కొద్ది రోజు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలెస్ట్రాశీ అంటారని ఇందులో ప్రోటీన్లు, రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని. వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని, ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని, ఇవి అమృతంతో సమానమని ఆయన పేరుకొన్నారు. తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కునే శక్తి ఎక్కువగా వుంటుంది.తల్లిపాలు పిల్లలను శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయి.తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతాయి. అని తెలిపారు7 నుండి 8 నెలల వయస్సు లో తల్లిపాల తో పాటు 3 సార్లు పై ఆహారం ఇవ్వాలని,9 నుండి 11 నెలలు, తల్లిపాల తో పాటు 4 సార్లుపై ఆహారం ఇవ్వాలని తెలిపారు తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు

# ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.రవి రాథోడ్



**గూడూరు,జూలై31జనంసాక్షి).**వానకాలం దృష్ట్యా ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని మానుకోట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్ తెలిపారు.శుక్రవారం గూడూరు మండలంలోని అయోధ్యపురం గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా వైద్య అధికారి రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక కేంద్ర పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి, లార్వాలను తొలగిస్తూ, ఇంటి పరిసరాల్లో కూలర్ లలో నీరు,కొబ్బరి చిప్పలు, రోళ్ళు,నీటి తొట్టిలు,నీరు నిల్వ ప్రాంతాలలో దోమలు పుట్టకుండా లార్వాలను తొలగించాలని,ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి పవన్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ రాంచెల్,హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు,లాలు,ఏఎన్ ఎం రజిత,మంజుల,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా వరంగంటి సంతోష్



**చెన్నారావుపేట, జూలై 31 ( జనం సాక్షి):** చెన్నారావుపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ అధ్యక్షులుగా వరంగంటి సంతోష్ ను ఎన్నుకున్నారు. శుక్రవారంమత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా ఎదురబోయిన వీరమల్లు( వీరేంద్రనాథ్), కార్యదర్శిగా ముత్యం రాజు, డైరెక్టర్లుగా అల్లాడి భాస్కర్, శ్యామంతుల రాజు, చింతకాయల లక్ష్మీనారాయణ, చింతకాయల నరేందర్, హంస వెంకటనారాయణ, హంస వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

గుడిహత్నూర్ జూలై,31( జనం సాక్షి) ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉండటంతో వాటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించరాదని హెచ్చరిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకపోవడం, విద్యుత్ తీగలు తెగి కనిపిస్తే వాటికి దూరంగా ఉండడం, నీటితో నిండిన రహదారులపై వాహనాలను జాగ్రత్తగా నడపడం అవసరం. చిన్నారులను వాగులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిస్తున్నారు. తక్కువ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా వెంటనే స్థానిక అధికారులకు లేదా అత్యవసర సేవలకు సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారుల సూచనలు పాటిస్తే భారీ వర్షాల వల్ల సంభవించే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని అధికారులు తెలిపారు.

### వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లూ... జర జాగ్రత్త!



స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడంతో వాట్సాప్ గ్రూపుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. గ్రామాలు, కాలనీలు, విద్యాసంస్థలు, ఉద్యోగులు, రాజకీయ పార్టీలు, వ్యాపార సంస్థలు ఇలా ప్రతి వర్గానికీ ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గ్రూప్ అడ్మిన్ల బాధ్యత కూడా అంతే పెరిగింది.గ్రూప్‌లో సభ్యులు పంపించే ప్రతి సందేశానికి అడ్మిన్ ప్రత్యక్షంగా బాధ్యుడు కాకపోయినా, చట్టవిరుద్ధమైన పోస్టులు, అసత్య ప్రచారం, విద్వేషపూరిత వ్యాఖ్యలు, అసభ్యకర కంటెంట్ లేదా ప్రజల్లో భయాందోళనలు కలిగించే సమాచారాన్ని గ్రూప్‌లో కొనసాగనివ్వకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అడ్మిన్‌పై ఉంటుంది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో నిర్ధారణ లేని వార్తలను ఫార్వర్డ్ చేయకుండా సభ్యులకు అవగాహన కల్పించడం, అనుమానాస్పద పోస్టులను వెంటనే తొలగించడం, అవసరమైతే సంబంధిత సభ్యులను గ్రూప్ నుంచి తొలగించడం వంటి చర్యలు తీసుకోవాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రతి పౌరుడి కర్తవ్యమని, గ్రూప్ అడ్మిన్లు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తే తప్పుడు ప్రచారం, అపోహలు, చట్టపరమైన ఇబ్బందులను చాలా వరకు నివారించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నెన్నెల సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



నెన్నెల, జూలై 31 (జనం సాక్షి ) అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకం ఎంతో ఉపయోగపడుతోందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. నెన్నెల మండలం ఘనాపూర్ గ్రామానికి చెందిన మల్లక్కకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల చికిత్స అనుమతి పత్రాన్ని (ఎల్‌వోసీ) ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఆరు హామీలను సమర్థంగా అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మెన హరీష్ గౌడ్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుబీర్ కేజీబీవీలో అసిస్టెంట్ , కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



కుబీర్, జూలై 31, (జనంసాక్షి): కుబీర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారిని సి. వాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు కేవలం దీజ-దీ కేటగిరీకి చెందిన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఆగస్టు 1 నుండి 10వ తేదీ లోపు తమ ఎస్సెస్సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో కుబీర్ కేజీబీవీ పాఠశాలలో నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను స్వీకరించబోమని ఎస్.ఓ స్పష్టం చేశారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

### ఉమ్మడి జైనూర్ సిర్పూర్ లింగాపూర్ మండలాల ఆదివాసి సమాజం ఏకమవ్వాలి



జైనూర్, జూలై 31(జనం సాక్షి) మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ల ఆధ్వర్యంలో, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి విద్యార్థి సంఘం తదితర ఆదివాసి సంఘాల నాయకులు సంయుక్తంగా అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చారు. వచ్చే ఆగస్టు 9 -- ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి సమాజం తన ఐక్యతను, సంస్కృతిని, సంప్రదాయాలను, హక్కులను ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప అవకాశమిది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి గుర్తించిన ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆదివాసుల చరిత్ర, సంస్కృతి, భాషలు, సంప్రదాయాలు, భూమి-అడవి-జలాలపై హక్కులు, రాజ్యాంగబద్ధ రక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలపై చైతన్యం పెంపొందించేందుకు ఈ దినోత్సవం ఎంతో ముఖ్యమైనది. ప్రస్తుతం ఆదివాసుల హక్కులు, మనుగడ, సంస్కృతి పరిరక్షణ కోసం ఉమ్మడి జైనూర్, సిర్పూర్, లింగాపూర్ మండలాల అన్ని ఆదివాసి సంఘాలు, మేధావులు, జాతి పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పటేళ్లు, దేవరీలు, యువత, విద్యార్థులు, మహిళలు ఒకే వేదికపైకి వచ్చి ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో తేదీ: 02-08-2026 (ఆదివారం) రోజున అత్యవసర సమావేశాన్ని నిర్వహిస్తున్నాము. కావున ఉమ్మడి జైనూర్ సిర్పూర్ లింగాపూర్ మండలాల 9 తెగల ఆదివాసి నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు మరియు ఆదివాసి ప్రజలందరూ తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ విలేకరుల సమావేశంలో లిగోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ మహాగావ్ సార్ మేడి ఆత్రం ఆనంద్ రావు, జంగాం మాజీ సర్పంచ్ కుమ్ర శ్యామ్ రావు, జైనూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు మడావి మనోహర్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఉ జైనూర్ మండల తుడుందెబ్బ అధ్యక్షులు మధురాజ్ మడావి, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు సెడ్మాకి భగవంత్ రావు, ఆదివాసి విద్యార్థి సంఘం సిర్పూర్ (యు) మండల అధ్యక్షులు అర్క యుగేందర్,అలాగే వివిధ గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ల సార్ మేడీలు, ఆదివాసి సంఘాల నాయకులు, గ్రామ పటేళ్లు, విద్యార్థి నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# భైంసా మున్సిపల్ కార్మికులకు డ్రెస్సులు, గ్లౌజుల పంపిణీ



భైంసా, జూలై 31 (జనంసాక్షి): భైంసా మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కిట్ డ్రెస్సులు, భద్రతా గ్లౌజులను ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో మున్సిపల్ కార్మికుల సేవలు అత్యంత ప్రశంసనీయమని అన్నారు. ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు వారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన రక్షణ సామగ్రిని అందించడం ద్వారా వారి సేవలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు పట్టణ అభివృద్ధికి వెన్నెముకలాంటివారని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 160 కేవీఏ విద్యుత్ నియంత్రిక ప్రారంభించిన ఫోర్మెన్ రవీందర్



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 31 ( జనం సాక్షి ) : స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మోడల్ కాలనీలో శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాలతో 160కేవిఎ సామర్థ్యం కలిగిన నూతన విద్యుత్ నియంత్రిక ఘనపూర్ టౌన్ సెక్షన్ ఫోర్మెన్ సంకె రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల కు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడానికి ఉన్నతాధికారుల సహకారంతో కృషి చేస్తున్నా మని అన్నారు. పట్టణ పరిధిలోని మాడల్ కాలనీ ఎల్లమ్మగుడి పరిసర ప్రాంతంలో ఇదివరకు 100 కేవిఎ విద్యుత్ నియంత్రిక ఉండడంతో,నూతన కట్టడాలు,సరఫరాలో పెరిగినవినియోగం,తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ కార్యా చరణలో భాగంగా డిఈ బి సారయ్య 100కేవిఎ స్థానంలో నూతన 160కేవిఎ సామర్థ్యం గల విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేయడం జరిగింది. నూతన నియంత్రిక ఏర్పాటుతో ఇక మాడల్ కాలనీలో విద్యుత్ సరఫరాలో లోఓల్టేజ్,ఓవర్లోడ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని ఫోర్మెన్ రవీందర్ అన్నారు,ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎల్.రామాచారి,లైన్ ఇన్స్పెక్టర్ ఓ.యాదగిరి,లైన్మెన్ వాసం శ్రీధర్, సురేందర్ రెడ్డి,అన్వర్ పాషా,అసిస్టెంట్ లైన్మెన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్దికి ఘన నివాళులు




చెన్నారావుపేట, జూలై 31 ( జనం సాక్షి): మండలంలోని లింగాపురం గ్రామ బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన నర్సంపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు ఒరుగంటి కమల్ హాసన్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఒరుగంటి రమేష్, గ్రామ యువజన నాయకులు ఒరుగంటి యాకయ్య, నమిండ్ల బాబు, పసునూటి ప్రమోద్, గుండేటి శ్రీరామ్(మింటు), బరిగెల రాకేష్, ఒరుగంటి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణి




నూగూర్ వెంకటాపురం జూలై 31(జనం సాక్షి ):-గిరిజన గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు . టేకులబోరు, మంగవాయి, ముక ్కనూరుపాలెం, రామచంద్ర పురం, మొర్రవానిగూడెం, ఆలుబాక, బర్రె బొంద మరియు ఏదిర గ్రామాలలోని జి.ఎస్.ఎస్ చైల్డ్ కేర్ కేంద్రాలలో సుమారు 600 మంది నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ మరియు పలకలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చైల్డ్ కేర్ ఇంచార్జిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.., గ్రేస్ సర్వీస్ సొసైటీ నిర్వహిస్తున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీని వారు ప్రత్యేకంగా అభి నందించారు. ఈ కార్యక్రమము ఆలు బాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, ఇంచార్జ్ రాయుడు సాధన మొరం డేవిడ్, మురవానిగూడెం రాయుడు జయరాజు,టీచర్స్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు అమరజీవి మేకల సర్వయ్య ఐదవ వర్ధంతికి ఘనమైన నివాళులు



**వేలేరు జూలై: 31(జనం సాక్షి)**సమాజంలో మనిషిని మనిషి దోపిడీ చేయని వ్యవస్థ నిర్మాణం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలలో వేలేరు మండలం కీసర గ్రామంలో మేకల సర్వయ్య తన జీవితకాలం ప్రజా పోరాటాలలో పాల్గొన్న ఆదర్శప్రాయుడని కర్రె బిక్ష పతి సిపిఐ జిల్లా కార్యదర్శి నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాట్లాడుతూ తెలిపారు. శుక్రవారం రోజున వేలేరు మండలం పిచర గ్రామంలో మేకల సర్వయ్య ఐదవ వర్ధంతి సభకు హాజరై మాట్లాడుతూ భూమి పంచాలని కూలి పెంచాలని ధరలు దించాలని పార్టీ ప్రజాసంఘాలలో క్రియాశీలకంగా పాల్గొన్న గొప్ప విప్లవ వీరుడు మేకల సర్వయ్య అని కొనియాడినారు. నేటి తరం సర్వయ్యను ఆదర్శంగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కీసర గ్రామంలో దొరల దౌర్జన్యాలను ఎదుర్కొంటూ పోలీసు అరెస్టులను ఎదుర్కొని పేద ప్రజలకు అండగా నిలిచిన సర్వయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని తెలిపారు. సభ ప్రారంభానికి ముందు కీసర గ్రామంలో సిపిఐ జెండా ఆవిష్కరణ మద్దెల ఎల్లేష్ సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఆవిష్కరించారు అనంతరం సర్వయ్య స్తూపం వద్ద పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగినది . ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి,జక్కు రాజు గౌడ్ కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి ఎన్ఎస్ స్టాలిన్, కాజీపేట మండల కార్యదర్శి మాలోత్ శంకర్,ధర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్ బొట్టు బిక్షపతి భార్య మేకల గౌరమ్మ కొడుకులు మేకల శంకర్, మేకల కుమారస్వామి, మేకల రమేష్ కూతురు లక్కీ శారద సురేష్ కోడళ్లు పద్మ, నిర్మల, ప్రియాంక,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ రాజు



**కేసముద్రం జులై 31 (జనం సాక్షి):**వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలర్ట్ నేపథ్యంలో ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ రాజు సూచించారు. ఈ మేరకు విపత్తు నివారణ చర్యలపై మండల స్థాయి సమీక్ష సమావేశం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. వరదలు సంభవించే అవకాశం ఉన్న రహదారులు, వాగులు,లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, అవసరమైతే సమీప ప్రాంతాల్లో షెల్టర్ హౌస్‌లు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి వారికి తగిన వసతి,అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ రాజ్, మున్సిపల్,వైద్య ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,అత్యవసర పరిస్థితుల్లో జిల్లా డిజాస్టర్ సెల్‌తో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. మండల తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో క్రాంతి,సీఐ సత్యనారాయణ,ఎస్ఐ. క్రాంతి కుమార్,ఎంఏఓ వెంకన్న,ఎంపీఓ హరిష్, మెడికల్ ఆఫీసర్,ఏఈ (విద్యుత్),పిఆర్, ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్,మున్సిపల్,ఫైర్ శాఖల అధికారులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో క్రాంతి కుమార్



**మల్హర్ , జూలై 31( జనం సాక్షి)** మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమీక్షా సమావేశాన్ని ఈనెల 5వ తేదీ బుధవారం ఉదయం 11:00 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ క్రాంతి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, మిషన్ భగీరథ, వ్యవసాయం, విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతితో పాటు మొత్తం 21 ప్రభుత్వ శాఖల పురోగతిపై సమీక్ష జరగనుందని మండల స్థాయి అధికారులు అందరూ తమ శాఖల ప్రగతి నివేదికలను ఆగస్టు 3వ తేదీలోగా మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

# హుండీ ఆదాయం లెక్కింపు

### మొత్తం ఆదాయం రూ. 9003222



**మంగపేట జూలై 31(జనంసాక్షి)**మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం 75 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం. వీరస్వామి తెలిపారు. దేవస్థానంలో మొత్తం 9 హుండీలను ఏర్పాటు చేయడం జరిగిందని యొక్క హుండీ లెక్కింపులను దేవదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షణాధికారి (కొమ్మల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి) సమక్షంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భక్తులు సమర్పించిన మొక్కుబడులు, కానుకల ద్వారా సమకూరిన మొత్తం ఆదాయం రూ. 9,00,322 రూపాయలు వచ్చాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, కారంపూడి పవనాకుమారాచార్యులు, ఏడునూతుల ఈశ్వరాచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ఆలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది అలాగే మణుగూరు, పాల్వంచ ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఈఎన్టి పరీక్షలను సద్వినియోగం చేసుకున్న గ్రామ ప్రజలు



**గోవిందరావుపేట: జూలై31 (జనం సాక్షి )**శుక్రవారం నాడు పసర గ్రామంలో చెవి, ముక్కు,గొంతు,థైరాయిడ్ వంటి పరీక్షలు పసర గ్రామ సర్పంచ్ భూక్య సుమాత ఆధ్వర్యంలో నిర్వహించినారు. డాక్టర్ సి హెచ్ విజయ్ కుమార్ హనంకొండ నుండి పసర గ్రామానికి విచ్చేసి ఉచితంగా చెవి,ముక్కు,గొంతు,థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారి లోపాలను గుర్తించి వారికి ఉచిత మందులు పంపిణీ చేసినారు. అనారోగ్య సమస్యలు తీవ్రంగా ఉన్న వారిని హన్మకొండ వారి ఆసుపత్రికి వచ్చి పూర్తి ట్రీట్మెంట్ చేపించుకోవాలని వారికి సూచించినారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఇలాంటి ఉచిత అవకాశం కలిగించి తన సేవను పస్రా గ్రామ ప్రజలకు అందిస్తున్నందుకు డాక్టర్ విజయకుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఉప సర్పంచ్ సంజన రెడ్డి, గ్రామ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు అందుబాటులో ఉండాలి

### మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్



**పెద్దవంగర జులై 31(జనం సాక్షి )** అధికారులు అందుబాటులో ఉండాలని మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు వేదికలో స్థానిక జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా,చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీఓ సురేష్ బాబు, ఎస్ ఐ ప్రమోద్ కుమార్ గౌడ్, ఎం ఏ ఓ, ఏ ఈ, అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీలకు ముందస్తు వైద్య సేవలు అందించాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు
- భారీ వర్షాల నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో వైద్య, తాగునీటి, రవాణా పరిస్థితులపై ప్రత్యేక దృష్టి





**జైనూర్, సిర్పూర్ యూ, జూలై 31 (జనం సాక్షి)** ఈరోజు ఉదయం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, సిర్పూర్ (యు) మండలం మరియు లింగాపూర్ మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో నమోదైన గర్భిణీల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆగస్టు నెలలో ప్రసవ తేదీలు ఉన్న గర్భిణీలను ముందస్తుగా గుర్తించి, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రసవానికి ముందే సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రవాణా అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రతి గర్భిణిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోజువారీ ఓపీ నమోదులు, రిజిస్టర్లు, వైద్య సేవల నిర్వహణను పరిశీలించారు. అవసరమైన అన్ని రకాల మందులు తగినంత నిల్వలో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత ఏ మాత్రం ఉండకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని వైద్య సిబ్బందికి స్పష్టం చేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అనంతరం లింగాపూర్ మండలంలో భారీ వర్షాల కారణంగా రవాణా సౌకర్యం దెబ్బతిన్న ఖీమా నాయక్ తండా మరియు లొద్దిగూడ గ్రామాలను ప్రాజెక్టు అధికారి సందర్శించారు. గ్రామాల్లోని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు, తాగునీటి సమస్యలు, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తదుపరి లింగాపూర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)తో సమావేశమై, మండలంలో నెలకొన్న పరిస్థితులు, వర్షాల ప్రభావం, గ్రామాల వారీగా అవసరమైన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అత్యవసర సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఖీమా నాయక్ తండాలో తాగునీటి సమస్యను గుర్తించిన ప్రాజెక్టు అధికారి, గ్రామానికి ఆర్.ఓ. తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అప్పటి వరకు ప్రజలు తప్పనిసరిగా నీటిని బాగా మరిగించి, చల్లారిన తర్వాత మాత్రమే తాగాలని సూచించారు. కలుషిత నీటిని వినియోగించకుండా జాగ్రత్తలు పాటించాలని, వర్షాకాలంలో నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. భారీ వర్షాల నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు, తాగునీటి సరఫరా, రవాణా సౌకర్యాలు, అత్యవసర సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రజల ప్రాణ రక్షణకు అవసరమైన అన్ని చర్యలు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని ప్రాజెక్టు అధికారి మంద మకరందు తెలిపారు.

# వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి

**జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**బచ్చన్నపేట జులై 31 ( జనం సాక్షి):** వరి సాగుకు బదులు ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండల శివారు ఎద్దుగూడెం గ్రామ రైతులతో సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులు పెసర. బొబ్బెర. కందులు లాంటి పంటలు వేయాలని అన్నారు. గ్రామంలో సాగు పరిస్థితులు, పంటల విస్తీర్ణం, దిగుబడులు, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై రైతులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రైతు బండారి బాలరాజు సాగు చేసిన పెసర, నువ్వుల పంటలను పరిశీలించి, ఎన్ని ఎకరాల్లో నువ్వులు, పెసర పంట వేశారు అని అడుగగా, రైతు తన పొలంలో మూడున్నర ఎకరాల్లో నువ్వుల పంట, ఐదు ఎకరాల్లో పెసర పంట సాగు చేస్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు. పంటల పెరుగుదల, సాగు ఖర్చు, ఆశిస్తున్న దిగుబడుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. గతంలో వరి సాగు చేసినప్పుడు వచ్చిన ఆదాయం, ప్రస్తుతం ప్రత్యామ్నాయ పంటల ద్వారా పొందుతున్న లాభాలపై రైతుతో చర్చించారు. రైతుల అనుభవాలను ఇతర రైతులకు తెలియజేసి, వరి సాగుకు బదులుగా పెసర, నువ్వులు, కందులు, మిర్చి, బెండ, వాక్కాయలు వంటి ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించాలని ఆయ సూచించారు. నీటి వినియోగం తక్కువగా ఉండే ఈ పంటలు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలమని పేర్కొన్నారు. గ్రామంలో సమీకృత వ్యవసాయ విధానాన్ని అనుసరిస్తున్న రైతు పరమేశ్వర్ వ్యవసాయ క్షేత్రాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. డ్రమ్ సీడింగ్ పద్ధతిలో సాగు, వివిధ పంటల సమీకృత సాగు, ఆదాయ వనరుల వైవిధ్యీకరణ వంటి అంశాలను పర్యవేక్షించి, అభినందించారు. ఇలాంటి నమూనా వ్యవసాయ పద్ధతులను రైతులకు పరిచయం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలతో మాట్లాడి, వారి ఉపాధి పరిస్థితులు, కూలీ వివరాలు తెలుసుకున్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని సాగు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు, సబ్సిడీలు, పంటల వైవిధ్యీకరణ, ఎల్‌నినో కంటింజెన్సీ కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు ఆరుతడి పంటల ప్రాధాన్యాన్ని వివరించి, వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు కు తెలిపారు. గ్రామ సభ నిర్వహించి, రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఈ పరిశీలనలో డీఏఓ అంబికా సోనీ, వ్యవసాయ శాఖ అధికారులు, సర్పంచి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటడం కాదు

# వాటిని సంరక్షించడమే అసలైన బాధ్యత

**జిల్లా వ్యవసాయ అధికారి ఈ. సురేఖ**



**నెన్నెల జులై 31 (జనం సాక్షి ):** మంచిర్యాల జిల్లా నెన్నెల రైతు వేదికలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఈ. సురేఖ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నేటి అవసరాలకు మాత్రమే కాకుండా భావితరాల భవిష్యత్తు కోసం కూడా పచ్చదనాన్ని పెంపొందించడం అత్యవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన, వ్యవసాయ విస్తరణ అధికారులు ధనలక్ష్మి, తిరుపతి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో పంచాయితీల అభివృద్ధి



**కాసిపేట జులై 31 (జనం సాక్షి )** ప్రజా ప్రభుత్వంలో పల్లెలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం కాసిపేట మండలంలోని పల్లంగూడ గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సర్పంచ్ దుస్సా విజయ చందు, ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పల్లంగూడ గ్రామ సర్పంచ్ దుస్సా విజయ చందు,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి ,ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పన్నాల మహేష్, జిల్లా జనరల్ సెక్రటరీ విక్రమ్ రావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉత్తూరి సత్తయ్య, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ రత్నం ప్రదీప్, ఉప సర్పంచ్ శేఖర్, సందీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజా ప్రతినిధులు




**కాసిపేట జులై 31 (జనం సాక్షి )** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తీరుకు వ్యతిరేకంగా మల్కేపల్లి సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. కాసిపేట మండలంలోని మల్కేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకొని ఎనిమిది నెలలు గడుస్తున్న ప్రారంభానికి ఎమ్మెల్యే రావడం లేదని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారి దగ్గరికి పలుమార్లు వెళ్లి పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి రావాలని కోరిన రావడం లేదని నూతనంగా నిర్మించిన పల్లంగూడ పంచాయతీ కార్యాలయం ప్రారంభానికి మాత్రం వచ్చారని అన్నారు. తమ పంచాయతీ కార్యాలయం ప్రారంబానికి రావకపోవడం బాధాకరం అని వాపోయారు. ఇలా మమ్మల్ని మా గిరిజన ప్రజలను అవమానపరుస్తూ మానసికంగా వేధించడం ఎమ్మెల్యే గారికి తగదని వాపోయారు. ఇప్పటికైనా ప్రారంభానికి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొట్నాక రఘుపతి,ఉప సర్పంచ్ జంజిరాల సందీప్ , వార్డు సభ్యులు వల్క పార్వతీబాయి , సీడశీ ప్రేమలత, శ్రీరాముల అనూష, పార్చకి ప్రవీణ్, కోడూరి విద్యాసాగర్, షెడ్మకి సక్కుబాయి, సల్లూరి రూప గార్లు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టిన సర్పంచ్



జైనూర్ మండల కేంద్రంలోని మాన్కుగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని బాబులగూడ 11కేవి మెన్ లైయిన్ గత రేండ్రుజులు కురిసిన అతి బారి వర్షం ప్రకృతి విపతు వలన విద్యుత్ స్తంభాలు పడిపోయి గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయం కలిగింది స్థానిక సర్పంచ్ కుమ్ర దేవ్ షావ్ పటేల్ సర్పంచ్ స్పందించి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు మాట్లాడి నేడు గ్రామస్తులు సహాకారంతో మరియు విద్యుత్ కార్మికుల బృందం కలిసి విద్యుత్ మరమ్మతులు పనులు చెపటారు మరియు గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయని పునరావృత్తం కలిగించారు ఈ కార్యక్రమంలో కుమ్ర దేవ్ షావ్ పటేల్ సర్పంచ్.సిడం కవిత మారుతి ఉపసర్పంచ్.హారిచంద్ కార్యదర్శి.కుమ్ర విష్ణు కారోబార్.సిడం జంగు వార్డు సభ్యుడు.లింగు.కిషాన్ .లైయిన్ మెన్ గ్రామస్తులు పాల్గొన్నారు

# పారదర్శకంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

**ప్రతిపాదిత కొత్త కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి**



**ములుగు ప్రతినిధి,జులై 31(జనంసాక్షి).** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కె కృష్ణవేణి అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. లశుక్రవారం ములుగు మండలంలోని చింతకుంట, జగ్గన్నగూడెం గ్రామాల్లో ప్రతిపాదిత కొత్త పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన భవనాల స్థితిగతులు, ఓటర్లకు సులభంగా చేరుకునే వీలుందా లేదా, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వేచి ఉండేందుకు తగిన స్థలం, దివ్యాంగులు, వృద్ధులు సులభంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ర్యాంపుల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పోలింగ్ కేంద్రాల పరిధి, ఓటర్ల సంఖ్య, గ్రామాల భౌగోళిక పరిస్థితులు, ఓటర్ల ప్రయాణ దూరం తగ్గేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఓటరుకు సౌకర్యవంతమైన, పారదర్శకమైన, సులభమైన ఓటింగ్ వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదిత కేంద్రాల్లో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి, ఎన్నికలకు ముందే అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడిన ఎన్నికల నమోదు అధికారి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎన్నికల సంఘం లక్ష్యాలను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ ఎన్ విజయ భాస్కర్, బూత్ లెవల్ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతికి ప్రగాఢ సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**పరకాల, జులై 31, (జనం సాక్షి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణవార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తెలంగాణ ఆకాంక్షల సాధన కోసం ఉద్యమకారుడిగా, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ప్రజానాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిరస్మరణీయులని అన్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి, నర్సంపేట నియో జకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూ రాలని భగవంతుణ్ని ప్రార్థి స్తూ,వారి కుటుంబ సభ్యుల కు, బంధువి ఁత్రులకు, అభి మా నులకు తన ప్రగాఢ సానుభూతిని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం, ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటు

**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 31 ( జనం సాక్షి ) :** తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అత్యంత అప్త మిత్రుడు నర్సం పేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం ఉమ్మడి వరంగల్ జిల్లాకే కాదు యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమ నాయకు డిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నార ని అన్నారు. ప్రతీ క్షణం ప్రజల కోసమే పరితపించే నాయకుడు ఈ రోజు మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషిం చిన పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మిక మరణం తీవ్రంగా కలచివే సిందని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు.

# పులిగిల్ల ప్రభుత్వ పాఠశాల లో "ప్లాస్టిక్ భూతం" పై అవగాహన సదస్సు



**నడి కూడ జులై 31 (జనం సాక్షి) :** నడికూడ మండలం ఎంపీయూపీఎస్ పులిగిల్ల పాఠశాలలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ, ఆరోగ్య సమస్యలపై విద్యార్థులతో "ప్లాస్టిక్ భూతం" పేరుతో వినూత్న అవగాహన స్కిట్ నిర్వహించారు. ఈ స్కిట్‌లో ప్లాస్టిక్ భూతం వేషధారణ ద్వారా ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి, పశు పక్ష్యాదులకు కలిగే నష్టాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించి గ్రామ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి గుడ్డ సంచులు, కాగిత సంచులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని, పరిశుభ్రమైన పాఠశాల--పరిశుభ్రమైన గ్రామ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వల్ల మానవ ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాలు ఏర్పడతాయని, మైక్రోప్లాస్టిక్స్ ద్వారా అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి "ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి -- ప్లాస్టిక్ రహిత గ్రామాన్ని నిర్మిద్దాం" అనే సందేశాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, సరూపరాణి మరియు విద్యా వాలంటీర్ నిరోషా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల "ప్లాస్టిక్ భూతం" ప్రదర్శన గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమం చివరలో "ప్లాస్టిక్‌కు నో చెప్పండి -- ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడండి" అనే సందేశాన్ని అందించారు.

## కొనసాగుతున్న ఆలయ తొలగింపు పనులు



**కాళేశ్వరం , జూలై 31 , ( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. బుధవారం గురు పౌర్ణమి రోజు పూజల అనంతరం గురువారం నుండి అధికారికంగా తొలగింపు పనులు ప్రారంభించారు. శు క్రవారం నాటికి దక్షిణ రాజగోపురం వైపు ఉన్న ఆలయ ప్రహరీ, ప్రాకార మండపము , సరస్వతి అమ్మవారి దేవాలయ తొలగింపు పనులు పూర్తయ్యాయి. తొలగించిన మట్టిని ఎక్కడ పోయాలనే సందిగ్ధంలో కాంట్రాక్టర్ ఉండగా అధికారుల సూచన మేరకు సరస్వతి ఘాట్ వద్దగల దేవాలయ భూమిలో తొలగించిన మట్టిని పోస్తున్నారు. ఆలయ తొలగింపు పనులలో భాగంగా తొలుత పాత సరస్వతి అమ్మవారి విగ్రహాన్ని అలాగే ఉంచగా గ్రామస్తుల, భక్తుల సూచన మేరకు ఆ విగ్రహాన్ని

# 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

**జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని**




**ములుగుప్రతినిధి,జూలై 31(జనంసాక్షి).** రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో రాబోయే వర్షాల వల్ల దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు, సెప్టెంబర్ మరియు అక్టోబర్ 2026 ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఆగస్టు నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని, జులై చివరి వారంలోనే వర్షాల వల్ల రాబోయే రోజుల్లో వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ములుగు జిల్లాలో దాదాపు 1 లక్ష 3 వేలకి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,514 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదని, తగు ఏర్పాట్లు చేసినామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని తెలియపరిచినారు. ఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, దీనికి తోడు సర్వర్ సమస్యలు రాకుండా తగు చర్య లు తీసుకుంటున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలిపారు.

# రామన్నగూడెం పుష్కర ఘాటు వద్ద పోటెత్తుతున్న వరద

**రెండవ ప్రమోద హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్న గోదావరి**



**ఏటూరునాగారం జూలై 31 (జనంసాక్షి)..** మండలం లోని రామ న్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి గత నాలుగు రోజుల నుంచి భారీగా కురుస్తున్న వర్షాలు కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తుండడంతో ఉగ్రరూపం దాల్చిన గోదారమ్మ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయం వద్ద 75.45 అడుగులు (16.97 మీటర్లు)నమోదైంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 73.32 అడుగులు (14.82 మీటర్లు) రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి 74.32 అడుగులు (15.82 మీటర్లు) కాగా ప్రస్తుతం గోదావరి నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తుంది మూడో ప్రమాద హెచ్చరిక స్థాయి 75.82 అడుగులు (17.32 మీటర్లు) కాగా ప్రస్తుతం ఆ స్థాయికి చెరువులో ఉంది. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

**గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



**మంగపేట,జూలై 31 (జనంసాక్షి)** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుండి వస్తున్న భారీ వరదల ఉధృతి నేపథ్యంలో మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద ముంపు ప్రాంతాలను అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వరద ముంపు ప్రాంతాలైన కమలాపూర్, పోదుమ్మర్, గౌరారంవాగు, అక్కినపల్లి మల్లారం ప్రాంతాలను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా అధికారుల బృందం స్థానిక గ్రామస్తులతో నేరుగా మాట్లాడి, వరద ముప్పు సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అత్యవసర, వరద ఉధృతి పరిస్థితులు తలెత్తితే, గ్రామంలో ముందుగా గుర్తించిన సురక్షిత ప్రాంతమైన స్థానిక పాఠశాలకు వెంటనే తరలివెళ్లాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, తహసిల్దార్ తోట రవీందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బద్రు నాయక్, ఇరిగేషన్ డి.ఈ, ఇరిగేషన్ ఏ.ఈ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి




**నిర్మల్ బ్యూరో, జూలై 31,(జనంసాక్షి)** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రాజెక్టుల పరిస్థితి, పంటల సాగు, ఎల్‌నినో ప్రభావం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల్లో భారీ వర్షాల వలన ప్రాజెక్టుల నీటి నిల్వలు, ఇన్‌ఫ్లో--ఔట్‌ఫ్లో పరిస్థితులు, దెబ్బతిన్న రహదారులు, వంతెనల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రహదారులు, వంతెనలు దెబ్బతిన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టులకు వస్తున్న ఇన్‌ఫ్లోను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మేరకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులకు పంట మార్పిడి విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి పంటకు బదులుగా ఆయిల్‌పామ్, కంది, నువ్వులు, పత్తి తదితర ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. కొత్త పంటల సాగుకు అవసరమైన విత్తనాల సరఫరాకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొంటూ రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించాలని సూచించారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండాయని తెలిపారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులు వేగంగా చేపడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా తాగునీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి విధానాలు పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తోందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గతంలో జిల్లాలో 38 శాతం వర్షపాతం లోటు ఉండగా ప్రస్తుతం అది 6 శాతానికి తగ్గిందని తెలిపారు. జిల్లాలోని 21 మండలాల్లో 17 మండలాలు సాధారణ వర్షపాతం స్థితికి చేరుకున్నాయని పేర్కొన్నారు. గతంలో నీటి ఎద్దడి మండలాలుగా ఉన్న ఇంద్రవెల్లి, భోరజ్, సిరికొండ, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాలు ప్రస్తుతం సాధారణ పరిస్థితికి చేరుకున్నాయని వివరించారు. ఈ ఏడాది జిల్లాలో 5,93,670 ఎకరాల్లో పంటల సాగు నమోదైందని, అందులో 4,37,698 ఎకరాల్లో పత్తి సాగు జరిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే కంది సాగు 44 వేల ఎకరాల నుంచి 56,751 ఎకరాలకు పెరిగిందని తెలిపారు. సాత్నాల, మత్తడి వాగు ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు వ్యవసాయంతో పాటు తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, ఆదిలాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజేశ్వర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరుకపోయినా బురదని తొలగింపు



**పెంచికల్ పేట్ జూలై 31,(జనంసాక్షి )** గత రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా, మండలంలోని ఎల్కపల్లి గ్రామంలోని బస్టాండ్ ప్రాంతం, సంజీవ నగర్ పాఠశాల పరిసరాలు మరియు ఇతర ప్రాంతాల్లో మురుగునీరు, బురద నిల్వ ఉండటంతో సమస్యను గుర్తించిన ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచందర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. పేరుక పోయినా బురదని ట్రాక్టర్ సహాయంతో తొలగించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య నిర్వహణకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వర్షాకాలంలో ఎక్కడైనా మురుగునీరు నిల్వ ఉండడం లేదా పారిశుధ్య సమస్యలు కనిపిస్తే వెంటనే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కాయదర్శి విజయ్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఆగస్టు 4న జిల్లా స్థాయి యోగాసన పోటీలు



**కుంటాల, జూలై 31(జనం సాక్షి):** నిర్మల్ జిల్లా యోగాసన స్పోర్టన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 4న జిల్లా స్థాయి యోగాసన ఎంపిక పోటీలు నిర్వహించనున్నారు. కల్లూర్ సాయిబాబా టెంపుల్లో ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి మల్లేష్ తెలిపారు. సబ్ జూనియర్ (10-14), జూనియర్ (14-18), సీనియర్ ఎ (28-35), సీనియర్ బి (35-45), సీనియర్ సి (45-55) విభాగాల వారికి ట్రెడిషనల్, ఆర్టిస్టిక్ సింగిల్, ఆర్టిస్టిక్ పెయిర్, రిథమిక్ పెయిర్ కేటగిరీల్లో పోటీలు ఉంటాయి. ఇందులో ఎంపికైన వారు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. వివరాలకు 9491125216, 9063981532 నంబర్లలో సంప్రదించాలని ఆర్గనైజర్ సెర్ల మౌనిక కోరారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట జూలై 31, 2026: జనంసాక్షి** వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ లతో కలిసి పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు చెత్త సేకరణ, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని పాతకొమ్ముగూడెం గ్రామంలోని చెరువును మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. చెరువు పరిస్థితి, నీటి నిల్వలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు తమ ఇండ్లను నిర్ణీత విస్తీర్ణంలో త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బంది హాజరు, పారిశుధ్య నిర్వహణ, ఓ.పి., ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పరిసర ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## అధికారులకు కీలక ఆదేశాలు : జిల్లా కలెక్టర్



**నిర్మల్, జూలై 31 (జనంసాక్షి):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడెం ప్రాజెక్టును ఆకస్మికంగా సందర్శించిన ఆయన నీటిమట్టం, నిల్వ, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల గ్రామాలకు నీటి విడుదలపై ముందస్తు సమాచారం అందించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు గేట్లు, నీటి ప్రవాహ ప్రాంతాలు వంటి ప్రమాదకర ప్రాంతాల్లోకి అనధికార వ్యక్తులు వెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఖానాపూర్ హైటెక్ సిటీ మైనారిటీ వసతి గృహానికి వెళ్లే మార్గంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిత్యావసర వస్తువులు, అవసరమైన సామగ్రి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సహాయక చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ అంకం మౌనిక, నీటిపారుదల శాఖ అధికారులు జగదీష్, రాజేంద్ర ప్రసాద్, ప్రవీణ్ కుమార్, వీరన్న, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహశీల్దార్లు ఖాజా మొయినుద్దీన్, సుజాత, ఎంపీడీఓ రాధా రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ల లోతు వాగులు దాటి గిరిజన గూడెంకు శ్రీహరి రావు

- బాధితురాలికి పరామర్శ..
- 11 ఇందిరమ్మ ఇళ్లకు హామీ

**నిర్మల్ బ్యూరో: జూలై 31 , (జనం/సాక్షి)** మామడ మండలం తోటిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని మల్కాపూర్ ఆదివాసీ గిరిజన గూడెంలో ఇటీవల వర్షాలకు ఇల్లు కోల్పోయిన సీడం గంగుబాయిని కాంగ్రెస్ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం పరామర్శించారు. వాహనాలు వెళ్లని మార్గంలో మోకాళ్ల లోతు వాగులు, ఒర్రెలను దాటి కాలినడకన గూడెంకు చేరుకుని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. గూడెంలోని 11 గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గూడెం ప్రజలు తమ ప్రాంతానికి తొలిసారిగా నాయకుడు వచ్చారని



ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కేశ్లాపూర్‌లో సివిల్ రైట్స్ డే



భీమిని జూలై31 జనం సాక్షి. భీమిని మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో శుక్రవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బికర్నాదాస్ హాజరై రాజ్యాంగం కల్పించిన హక్కులు వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. కుల మత లింగ వరణ బేధాలు లేకుండా అందరినీ సమానంగా చూడటం రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరం సమానంగా వినియోగించుకోవడం గ్రామీణ స్థాయిలో ప్రజలకు వచ్చిన సమస్యలను ఎవరికి ఇబ్బంది కలిగించకుండా పరిష్కరించుకోవడం తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుపెరిటెండెంట్ వేణుగోపాల్ ఏపీఓ సత్యప్రసాద్ మండల సర్వేయర్ జిపిఓ శ్రీదేవి పంచాయితీ కార్యదర్శి అజయ్ కేసులాపూర్ సర్పంచ్ సతీష్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారుద.

# భూ సర్వేపై రైతులకు అవగాహన



తాండూర్, జూలై 31(జనం సాక్షి ) మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ రేపల్లెవాడలో సమగ్ర భూ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ ఆకుల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ఏడీ శ్రీనివాస్, తహశీల్దార్ జ్యోత్స్న సర్వే వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఏడీ శ్రీనివాస్ , తాసిల్దార్ తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న , ఆర్ ఐ మురళి .. సర్వేయర్ రామకృష్ణ , పంచాయతి సెక్రటరీ లక్ష్మణ్ , మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ మరియు వార్డు మెంబర్లు.. రేపల్లెవాడ గ్రామ ప్రజలు రైతులు,పాల్గొన్నారు

## ఆగస్టు 1 నాడు ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి

- తపస్ మానుకోట జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జంజీరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ



తొర్రూరు, జూలై 31 ( జనం సాక్షి): ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలన్నా, పిఆర్సి అమలు, డిఎలు విడుదల జరగాలన్న ఉద్యోగ ఉపాధ్యాయులు ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని,ప్రస్తుత ప్రభుత్వంలో ఉద్యోగ,ఉపాధ్యాయులు పోరాడకుండా ఏమి సాధించలేని పరిస్థితి వచ్చిందని అందుకే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రకటించిన దశలవారీ కార్యాచరణలో భాగంగా చివరి దశ పోరాటానికి ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లు వేలాదిగా ఆగస్టు 1వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే రాష్ట్రవ్యాప్త మహాధర్నా కార్యక్రమానికి హాజరై ఉద్యోగ,ఉపాధ్యాయు,పెనినర్ల యొక్క శక్తిని ప్రభుత్వానికి తెలియచేయాలని తపస్ జిల్లా అధ్యక్షులు జంజీరాల నాగరాజు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియచేసారు.ప్రభుత్వం వెంటనే ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా ఉద్యోగ,ఉపాధ్యాయులకు సి.పి.ఎస్ తొలగించి ఓ.పి.ఎస్ అమలుచేయాలని, అదే విధంగా 317 బాధితుల కోసం తీసుకుని వచ్చిన 190 జీవోలో భాగంగా అప్పై చేసుకున్న, అర్హులైన అందరూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే డిప్యుటేషన్లు ఇవ్వాలి అని పేర్కొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం




నడికుడ జూలై 31 (జనం సాక్షి) నడికుడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ రామకృష్ణ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి మండలంలోని 14 గ్రామాల సర్పంచులు పలు శాఖల అధికారులు హాజరయ్యారు ఈ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది ఈ సమావేశంలో పలు గ్రామాల సర్పంచ్లు వారి వారి గ్రామాలలో ఉన్న సమస్యలను వెలిబుచ్చారు గ్రామాలలో ఉన్న అట్టి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు మరియు గ్రామాల అభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధుల వివరాలను అధికారులు చదివి వినిపించారు అదేవిధంగా వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాలలో గ్రామ ప్రజలకు ఎలాంటి సీజనల్ వ్యాధులు మురికి కాలువల లో బ్లీచింగ్ పౌడర్ మరియు దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలి అని గ్రామాల సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మార్గవీ రెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెద్దబోయిన రవీందర్ యాదవ్ మరియు పలు గ్రామాల సర్పంచులు పలు శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

- మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు
- కరపత్రాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 31 ( జనం సాక్షి ) : మానుకోట నుండి ట్యాంక్ బండ్ హైదరాబాద్ వరకు కల్లు గీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గీతఅన్నల చైతన్య బస్సు యాత్ర ఈనెల 10న జనగామ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఈ చైతన్య యాత్రకు జిల్లాలోని గీతా కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని కొత్తపెల్లి లో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తపెల్లి గౌడ సంఘం అధ్యక్షుడు బూరు వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ముక్కెర స్వరూప రవియాదవ్ శుక్రవారం కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరపత్రాల ను ఆవిష్కరించారు. గీతా కార్మికులు అన్ని విధాల అభివృద్ధి చెందాలని సర్పంచ్ కోరారు.ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, 4 వేల పెన్షన్,10 లక్షల ఎక్స్ గ్రేసియా పెంచి రాష్ట్రంలో ఎక్కడ ప్రమాదానికి గురైన వర్తింప చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన గీతా కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్గ్రేషియా 20 కోట్లు వెంటనే బాధితులకుఇవ్వాలని,తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి చెట్లను రక్షించాలని తదితర డిమాండ్ల సాధనకై బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జరుగు ఈ బస్సు యాత్రకు గీతా కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్, ఉప సర్పంచ్ గోవింద్ ఇసాక్, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు,మండల ప్రధానకార్యదర్శి పులి శ్రీనివాస్, కొత్తపెల్లి గౌడ సంఘం అధ్యక్షుడు బూరు వెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యక్షుడు గట్టు చిన్న కుమార్, రంగు శంకరయ్య, బూరు మల్లేశం, బూరు యాదగిరి, బూరు రాజశేఖర్, కనకటి వెంకటేశం, గౌడ సంఘం సభ్యులు, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తే సంస్థ మరింత అభివృద్ధి చెందుతుంది

## జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(జనంసాక్షి): యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య పరస్పర అవగాహన, సమన్వయం, సహకారంతో పనిచేస్తే సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తుంది అని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏరియా జీఎం కార్యాలయంలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సమావేశంలో అధికార సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసి ప్రతినిధులు, యూనియన్ నేతలు, ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో యూనియన్ ప్రతినిధులు ఉద్యోగుల సంక్షేమం, గనుల భద్రత, పని పరిస్థితులు, మౌలిక వసతులు, వైద్య సేవలు, తాగునీటి సరఫరా, రవాణా, క్వార్టర్ల నిర్వహణ తదితర అంశాలపై సమస్యలు, సూచనలు అధికారుల దృష్టికి తెచ్చారు. విభాగాధిపతులు స్పందిస్తూ, పరిష్కారానికి వీలైన అంశాలపై తక్షణ చర్యలు తీసుకుంటామని, విధానపరమైన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, భద్రత, సంస్థ అభివృద్ధి యాజమాన్యం ప్రధాన లక్ష్యాలని జీఎం పేర్కొంటూ, కార్మిక సంఘాలు ప్రస్తావించిన ప్రతి సమస్యను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ రవికుమార్, ఏజీఎం ఐఈడీ జ్యోతి, పీఓలు శ్యామ్ సుందర్, డి. రామస్వామి, గ్రూప్ ఏజెంట్ ఎం. తిరుపతి, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్, ఐఎన్‌టీయూసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇల్లు...ఇంట్లోని పని వస్తువులు ధ్వంసం



భీమిని జూలై31 జనం సాక్షి భీమిని మండలంలోని బిట్టురుపల్లి పంచాయతీ రాజారం గ్రామంలో గురువారం సాయంత్రం ఇల్లు కూలిపోయిన ఘటన చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే గత మూడు రోజులుగా భీమిని మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు రాజారానికి చెందిన సిడెం రమేష్ ఇల్లు వర్షానికి మొత్తం నానిపోయి కుప్పకూలింది దీంతో ఇంట్లో ఉన్న రెండు బెడ్లు ఇతర సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయ్యాయి విషయం తెలుసుకున్న భీమిలి ఎస్సై కోటేశ్వర్ తహసిల్దార్ బికార్నాదాస్ ఆర్ఐ కిషన్ రావు సిబ్బంది సర్పంచ్ దశరథ్ సీడం రమేష్‌ను పరామర్శించడంతోపాటు ప్రభుత్వానికి నివేదిక సమర్పించి అన్ని విధాల ఆదుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.


# చెరువులు, వాగుల వద్దకు వెళ్లవద్దు

- జిల్లా మత్స్యశాఖాధికారి వై. విజయ్ కుమార్

**జయశంకర్‌భూపాలపల్లిబ్యూరో,(జనంసాక్షి):** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున మత్స్యకారులు ఎవరూ చెరువులు, రిజర్వాయర్లు, కుంటలు, వాగులు, కాలువలు వంటి వాటిలోకి చేపల వేటకు వెళ్లవద్దని జిల్లా మత్స్య శాఖాధికారి వై. విజయ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, వర్షాల కారణంగా జలాశయాలకు వరద నీరు భారీగా చేరుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చెరువు, కుంటల మత్తడి వద్ద ఎదురుగా జాలీలు, వలలు ఇతర వస్తువులు ఏర్పాటు చేయరాదని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ఈ సమయంలో ఎవరైనా వరదల్లో చిక్కుకున్నట్లయితే మత్స్యకారులు వెంటనే రక్షించాలని కోరారు. ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత మత్స్యకారులపైనా ఉందని, అందుకే వారు తమ సేవలను రెస్క్యూ బృందాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. చెరువులు, కుంటలు, వాగులు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని స్పష్టం చేశారు. భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు పాటించాలని జిల్లా మత్స్య శాఖాధికారి వై. విజయ్ కుమార్ తెలిపారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త తీవ్ర

- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు,



**పెద్దవంగర, జులై 31, (జనం సాక్షి );** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. నల్లబెల్లి మండల జడ్పీటిసిగా ఎన్నికై వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గా, నేను కొడకండ్ల మండల జడ్పీటిసిగా ఎన్నికై వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గా ఇద్దరం ఎంతో సన్నిహితంగా ఐదేళ్లు పనిచేశామని, పెద్ది సుదర్శన్ రెడ్డి లాంటి మచ్చలేని నాయకుడు ఉద్యమమే ఊపిరిగా రాష్ట్ర సాధనే లక్ష్యంగా నడిచారని, పెద్ది సుదర్శన్ రెడ్డిలో ఎంతో ఓర్పు, సహనం స్నేహభావం ఉండేదని అటువంటి వ్యక్తి మరణించడం నర్సంపేట ప్రజలకు తీరని లోటు అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# 5వ కమాండెంట్ కె.సుబ్రహ్మణ్యంకు ఘన వీడ్కోలు

## సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు పరేడ్



**గోవిందరావుపేట జులై31 (జనం సాక్షి )** మండలంలోని చల్వాయిలోని తెలంగాణ స్పెషల్ పోలీస్ 5వ బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం పదవీ విరమణ సందర్భంగా బెటాలియన్ ఆవరణలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యంకి బెటాలియన్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆకట్టుకునే వీడ్కోలు పరేడ్ నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి, పోలీసు శాఖకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. తన పదవీ కాలంలో బెటాలియన్‌లో క్రమశిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం, శిక్షణా ప్రమాణాల పెంపు మరియు ప్రజాసేవకు విశేష కృషి చేసి బెటాలియన్ అభివృద్ధికి విశేష సేవలందించారని అధికారులు పేర్కొన్నారు. అనంతరం బెటాలియన్ అధికారులు, సిబ్బంది గ్రాండ్ సెండ్-ఆఫ్ నిర్వహించి భావోద్వేగపూర్వకంగా వీడ్కోలు పలికారు. పుష్పవర్షం మధ్య కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ని ఘనంగా సాగనంపుతూ, పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు అదనపు కమాండెంట్ సీతారాం సహాయ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, ధర్మారావు , ఆర్.ఐలు, కిరణ్, భాస్కర్, స్వామి,శ్రీధర్ సాయిబాబు,వెంకటేశ్వర్లు, మంత్రివర్గ సిబ్బంది, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంటరానితనం అస్పృశ్యత నిర్మూలించడానికే పౌరహక్కుల దినోత్సవం




**మహదేవపూర్:జూలై 31 (జనంసాక్షి):** అంటరానితనం అస్పృశ్యత లేదా వివక్షత ఉన్నట్లయితే వాటిని నిర్మూలించేందుకు పౌర హక్కుల దినోత్సవం ప్రభుత్వం నిర్వహించడం జరిగిందని ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఎడపల్లి గ్రామంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ఏడపల్లిగ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ ప్రజల సమక్షంలో పౌరహక్కుల దినోత్సవం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలపై గ్రామంలో ఎటువంటి అంటరానితనం అస్పృశ్యత లేదా వివక్షత ఉన్నట్లయితే వాటి గురించి చర్చించడంతోపాటు వాటిని నిర్మూలనకు ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు రాజ్యాంగపరమైన హక్కులను తీసుకోవలసిన చట్టపరమైన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జగన్ మోహన్ రెడ్డి. సర్పంచ్ మోతే లీలా రాణి సాంబయ్య . గ్రామ కార్యదర్శి గ్రామ పరిపాలన అధికారి రాజశేఖర్. పోలీస్ శాఖ అధికారులు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కుమ్మరి రాజు. వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సెర్ప్ పనులు సకాలంలో పూర్తి చేయాలి



**కాటారం, జూలై 31 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సెర్ప్ డిపార్ట్‌మెంట్ పనులన్నింటినీ సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా వెదురు సాగు చేసే రైతులను గుర్తించి రెండు రోజుల్లోగా వర్క్ ఎస్టిమేషన్ చేయించాలని సూచించారు. సంఘంలో లేని మహిళలను సభ్యులుగా చేర్చుకొని సభ్యులకు ఈ-కేవైసీ చేయాలని, బ్యాంకు రుణాలు ఇప్పించి రికవరీ 100 శాతం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. జలసిరి కింద ఫారం పాండ్ల లబ్ధిదారులను గుర్తించి వెంటనే వర్క్ ఎస్టిమేషన్ చేయించాలని, బ్యాంకు, శ్రీనిధి, మండల సమాఖ్య ద్వారా ఇచ్చిన రుణాలను 100 శాతం రికవరీ చేయాలని ఆదేశించారు.

# ఫోన్ చేస్తే చాలు.. సమస్యకు వెంటనే పరిష్కారం

## ఏఎస్ఐ రమేష్ సేవలు మరువలేనివి, ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరికొండ జులై 31 (జనం సాక్షి) :** సిరికొండ పోలీస్‌స్టేషన్‌లో ఏ సమస్య వచ్చినా ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందించి, వెంటవెంటనే పరిష్కరించే సేవాభావం కలిగిన పోలీసు అధికారి ఏఎస్ఐ రమేష్ అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రశంసించారు. శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ రమేష్‌ను సిరికొండ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసిన రమేష్ సేవలు సిరికొండ మండల ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, సహృదయత ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. సిరికొండ మండలానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది రమేష్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు మాయానికి సిద్ధం..?

- సాదా బైనామా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి
- బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మారపల్లి క్రాంతికుమార్

**శాయంపేట, జులై 31 ( జనం సాక్షి)** శాయంపేట మండలంలో ప్రభుత్వ భూములను అక్రమ మార్గంలో పట్టాలు చేసుకొనుటకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. శాయంపేట మండలంలో సాదా బైనామా ప్రక్రియ ద్వారా పట్టాలు చేపించుకునే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని కొంతమంది రాజకీయ పెద్దలు అధికారులను మచ్చిగ చేసుకుని అక్రమ మార్గంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములను పట్టాలుగా మార్చుకోవాలని శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని మండలంలోని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు అని అన్నారు. కాబట్టి సాదా బైనామా ప్రక్రియ రెగ్యులరైజేషన్ లో పూర్తిగా పారదర్శకంగా ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు పట్టా పాస్ పుస్తకాలు జారీ చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ భూములు కాజేసే అవకాశాలు కూడా కనబడుతున్నాయి. ఈ అక్రమాలకు కొంతమంది అధికారులు సహకరిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి కాబట్టి ఎక్కడ కూడా ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అక్రమంగా పట్టాలు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొగ్గం సుమన్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి, మారేపల్లి విజయ్ జిల్లా ఉపాధ్యక్షులు, మారే పెల్లి సుధాకర్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**పరకాల, జులై 31, (జనం సాక్షి):** పరకాల పట్టణంలోని ఎఫ్ జె ఫంక్షన్ హాల్‌లో ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జరిగే సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక అమరధామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు పై సమాజంలో జరుగుతున్న ఆర్థిక సామాజిక అణిచివేత పై ఈ శిక్షణ తరగతుల్లో బోధిస్తారని వారు పేర్కొన్నారు. పరకాల పట్టణం లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహించబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొజ్జ హేమంత్ బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన అర్చకుడికి సన్మానం



**పాలకుర్తి, జూలై 31(జనంసాక్షి)** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అర్చకుడిగా విధులు నిర్వహించి శుక్రవారం పదవీ విరమణ పొందిన దేవగిరి లక్ష్మన్నను ఆలయ కార్య నిర్వాహణాధికారి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని ఆలయ మండపంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. శ్రీ సోమేశ్వరాలయంలో ప్రధాన అర్చకుడుగా విధులు నిర్వహించిన లక్ష్మన్న ఇరవై ఆరు ఏళ్ల పాటు భగవంతుని సన్నిధిలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల పట్ల మర్యాద పూర్వకంగా లక్ష్మన్న విధులు నిర్వహించేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని అన్నారు. విధుల్లో ఉన్నప్పుడు చేసిన సేవలే ప్రజలు గుర్తుంచుకుం టారని అన్నారు. అనంతరం ఆలయ అర్చక, ఉద్యోగులు లక్ష్మన్నను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక, ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ డీ.వీ.ఆర్ శర్మ, అనిల్, నాగరాజు, రమేష్, రాములు, శ్రీనివాస్, ఓంప్రకాష్, సతీష్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత కుటుంబాలకు పెనుమల్ల కృష్ణారెడ్డి సేవలు



**వాజేడు జూలై 31 (జనం సాక్షి)** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదులు ఉప్పొంగి పోయి గ్రామాల్లోని ఇండ్లల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. దీనిని గమనించిన బి ఆర్ ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు పెనుమల్ల రామ కృష్ణారెడ్డి ముంపుకు గురవుతున్న కుటుంబాలను మానవత్వంతో సురక్షిత ప్రాంతాలకు వారే స్వయంగా బాధిత సామగ్రిని మోస్తూ ట్రాక్టర్ సహాయంతో తరలిస్తున్నారు. వాజేడు మండలాన్ని గోదావరి చుట్టూ ముట్టగా సిరప్ చిన్న వెంకటరెడ్డి అనే వ్యక్తి ఇంట్లోకి భారీగా వరద నీరు చేరడంతో వారి ఇంటిలోని సామాగ్రి వారిని స్వయంగా ట్రాక్టర్ సహాయంతో తరలించి సురక్షిత ప్రదేశానికి తీసుకువెళ్లారు. దీంతో అక్కడ ప్రజలు వారి సేవా కార్యక్రమాలను చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పెనుమల్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ వర్షాలకు ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. మారుమూల ప్రాంతాల్లోని గర్భిణీలను ఆస్పత్రిలో సురక్షితంగా ఉంచాలని వెల్లడించారు.

## వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- కుటుంబానికి సమయాన్ని కేటాయించాలి.
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్.



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడుపుతూ ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సన్మాన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, కుటుంబానికి దూరంగా ఉండి ప్రజల భద్రత కోసం అంకితభావంతో సేవలందించడం పోలీస్ సిబ్బంది గొప్పతనమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పై ఎండి. ఫజల్ ఉల్లా ఖాన్, ఏఎస్ఐ జే. సమ్మిరెడ్డి, ఏఆర్ఎస్ఐ ఎస్. ఉపేందర్ లను సన్మానించి శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. అదేవిధంగా ఇటీవలే అకాల మరణం చెందిన మహిళా కానిస్టేబుల్ సంగీత కుటుంబానికి బ్యాంక్ ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద మంజూరైన రూ. 15 లక్షల చెక్కును ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, బ్యాంక్ అధికారులు సంయుక్తంగా పంపిణీ చేశారు. కానిస్టేబుల్ సంగీత మరణం శాఖకు తీరని లోటని, ఆమె కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ అన్నారు. ఇలాంటి పథకాలు ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, పోలీస్ అధికారులు, బ్యాంక్ అధికారులు, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా విద్యాశాఖాధికారి ఎం. రాజేందర్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(జనంసాక్షి):** జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి స్థానిక అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం. రాజేందర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి 10 నెలల తాత్కాలిక ప్రాతిపదికన ఈ నియామకాలు చేపడతామని ఆయన వివరించారు. మహాదేవ్‌పూర్ మండలం ఎంపీపీఎస్ కాళేశ్వరం (ఎస్సీ కాలనీ), చిట్యాల మండలం ఎంపీపీఎస్ నవాబ్‌పేట, రేగొండ మండలం ఎంపీపీఎస్ మడ్తపల్లి, మల్హర్‌రావు మండలం ఎంపీపీఎస్ రామారావుపల్లి పాఠశాలల్లో ఒక్కొక్కటి చొప్పున ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

**- అర్హతలు ఇలా ఉన్నాయి**

ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత తప్పనిసరి. ప్రైమరీ డిప్లమా లేదా ప్రైమరీ ట్రైనింగ్ చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తామని డిఈఓ తెలిపారు. ఈ పోస్టుకు నెలకు రూ. 8వేలు గౌరవ వేతనం ఉంటుందని తెలిపారు. ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలి. అభ్యర్థి వయసు 18 నుండి 44 సంవత్సరాల లోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎక్స్ సర్వీస్ మెన్, దివ్యాంగ అభ్యర్థులకు నిబంధనల ప్రకారం వయో పరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ పోస్టుకు నెలకు రూ. 6వేలు గౌరవ వేతనం చెల్లిస్తారు. స్థానిక అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

**- ఆగస్టు 5తో గడువు..**

ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 3 నుండి 5వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు సంబంధిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని డిఈఓ కోరారు. దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాల కోసం సంబంధిత మండల డిఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్ర పటానికి బిఆర్ఎస్ శ్రేణులు నివాళులు




**నూగూర్ వెంకటాపురం జూలై 31(జనం సాక్షి ):-** వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంప రాంబాబు,"ఉద్యమకారుడు చిడెం రవికుమార్" మాట్లాడుతూ..పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రజల కోసం నిరంతరం పనిచేసిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడుంబా శ్రీను, వేల్పురి లక్ష్మీనారాయణ, గద్దం వివేక్ బట్ట నాగేంద్రబాబు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధినేత పెద్ద సుదర్శన్ రెడ్డి మరణం తీరని లోటు



**గోవిందరావుపేట జులై 31.(జనం సాక్షి )** తెలంగాణ ఉద్యమ నేత నర్సంపేట మాజీ ఎం. ఎల్. ఏ. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటని ఉద్యమకారుల ఫోరమ్ ములుగు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 2001లో కెసిఆర్ పిలుపు మేరకు ఉద్యమంలో చేరి రాష్ట్రము వచ్చేవరకు నిరంతరం పోరాడిన ధీరుడు అని కొనియాడారు.. జడ్పీటీసీ గా మొదలు పెట్టి ఎంఎల్ఏగా కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించి అనతి కాలం లోనే మంచి పేరు సంపాదించడమే కాకుండా, అందరితో కలిసి మెలిసి ఉండడం ఆయన ప్రత్యేకత అని అన్నారు.. ఉద్యమకారుల పరిస్థితి చూసి చలించిన ఆయన సభలో మొదటిసారి వారిని ఆదుకోవాలని వారి సంక్షేమం గురించి పట్టించుకోవాలని ప్రభుత్వం ను కోరి ఉద్యమకారుల హృదయం లో నిలిచిపోయారు..అండగా నిలిచి అనతి కాలం లోనే దూరమవడంతో తీవ్ర ఆవేదన కు గురవుతున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు జిల్లా ఉద్యమకారుల తరపున సంతాపాన్ని తెలియచేస్తూ, మనోధైర్యం ప్రసాదించాలని కోరుతున్నామన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గంగారం విద్యార్థి ఎంపిక

### అథ్లెటిక్ రంగంలో రాణిస్తున్న దామెర శ్రీ వంశి



**కాటారం జులై 31 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన విద్యార్థి దామెర శ్రీ వంశీ జిల్లాలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు హనంకొండ లోని జే ఎన్ ఎస్ పాఠశాలలో జరుగు పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సంపాదించాడు . కొయ్యూరు గ్రామంలోని శ్రీ దేవి విద్యోదయ విద్యాలయం లో చదువుతున్న విద్యార్థి ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కు దుదుల రాజు ఆనందం వ్యక్తం చేశారు . ఎనిమిది సంవత్సరములు అథ్లెటిక్ విభాగంలో గంగారం గ్రామ విద్యార్థి ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**మంగపేట జూలై 31(జనంసాక్షి)** వర్షాకాలం నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా మండలంలోని కోమటిపల్లి పరిధిలోని శ్రీరామ్‌నగర్, కొత్తూరు మోట్లగూడెం, కోమటిపల్లి బాలుర హాస్టళ్లలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మండల వైద్యాధికారిని డా. సోమ అఖిల నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వర్షాకాలంలో ప్రబలే వ్యాధులపై వైద్య సిబ్బంది డెంగ్యూ, మలేరియా, రాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్‌లు నిర్వహించారు. వర్షాకాల ప్రభావంతో పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తున్న ఫంగల్ ఇన్ఫెక్షన్లు, ఇతర సాధారణ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను క్షుణ్ణంగా పరీక్షించారు. పరీక్షలు నిర్వహించిన వెంటనే, అవసరమైన వారికి ఉచితంగా వైద్యాన్ని అందిస్తూ అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి ముత్తమ్మ, రవి తేజ, ఏఎన్ఎం జయ, ఆశా కార్యకర్తలు కృష్ణకుమారి, యశోద, రేఖ పాల్గొన్నారు.

### పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలి

**పెద్దవంగరజూలై31(జనంసాక్షి)**మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం అమలులో అత్యంత క్రియాశీలకంగా,బాధ్యతయుతంగాపనిచేస్తున్న విబిజి రామ్ జి (ఉపాధి హామీ) ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని విబిజి రామ్ జి మండల సిబ్బంది డిమాండ్ చేశారు. రాష్ట్ర మరియు జిల్లా జెవిసి ఆదేశాల మేరకు మండల ఎంపిడిఓ కి వినతి పత్రం అందించి నల్లబ్యాడ్జి లు ధరించి నిరసన తెలియజేసారు. విబిజి రాంజీలో పనిచేస్తున్న ఉద్యోగులకు తక్షణమే పే స్కేల్ అమలు చేసి, తక్షణమే 3 నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలనీ, ప్రతి నెల 1వ తేదిన వేతనాలు చెల్లించాలని, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల సమ్మె కు కూడా వెనుకాడబోమని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సూదగాని యాకయ్య, సుమన్, సురేష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేల రాలిన ఉద్యమ కిరీటం

## గుండెపోటుతో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత



**నల్లబెల్లి, జులై 31 (జనం సాక్షి):** తెలంగాణ ఉద్యమ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి (52) కన్నుమూశారు. గత ఆదివారం గుండెపోటుకు గురై హైదరాబాద్‌లోని యశో ద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది.తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలోనూ ముందుండేవారు. నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రజలకు చేరువై సేవలందించారు. ఆయన మరణం ఉద్యమ శ్రేణులకు, నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నల్లబెల్లిలో నిర్వహించిన అంతిమయాత్రకు పార్టీలకతీతంగా వేలాదిమంది ప్రజలు, అభిమానులు, నాయకులు తరలివచ్చి తుది వీడ్కోలు పలికారు. ప్రధాన రహదారి వెంట బారులు తీరిన ప్రజలు తమ అభిమాన నాయకుడిని కడసారి చూసేందుకు పోటీపడ్డారు. ఎలాంటి అవాంఛనీయ ఘట నలు చోటుచేసుకోకుండా పోలీ సులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నారక్కపేట శివారు నుండ ప్రారంభమైన పార్థివయాత్ర రుద్రగూడెం, శనిగరం కూడలి మీదుగా నల్లబెల్లి ప్రధాన రహదారి గుండా స్వగృహానికి చేరుకుంది. డప్పు చప్పుళ్ళు, నినాదాల మధ్య భారీగా సాగిన శోభాయాత్రలో ప్రజలు అడుగడుగునా పూలవర్షం కురిపించి నివాళు లర్పించారు.నివాళులర్పించిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు...నల్లబెల్లిలోని పెద్ది నివాసం వద్ద మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సంస్థలో చెరగని ముద్ర వేసిన అధికారులు ఎప్పటికీ గుర్తుంటారు

### జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(జనంసాక్షి):**ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమైన దశే. అయితే తమ సేవలతో సంస్థలో చెరగని ముద్ర వేసిన అధికారులు ఎప్పటికీ గుర్తుంటారు అని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సింగరేణిలో 37 సంవత్సరాలు నిబద్ధత, అంకితభావంతో సేవలందించిన పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జీఎం ముఖ్య అతిథిగా హాజరై మారుతిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, కావూరి మారుతి ఉద్యోగుల సంక్షేమం, సేవా సంబంధిత అంశాల నిర్వహణ, కార్మిక-యాజమాన్య సత్సంబంధాలు, పారదర్శక పరిపాలన, మానవ వనరుల అభివృద్ధిలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, పదోన్నతులు, బదిలీలు, క్రమశిక్షణతో కూడిన పరిపాలన, యువ ఉద్యోగులకు మార్గనిర్దేశం వంటి అనేక రంగాల్లో ఆయన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబంతో కలిసి ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.సన్మానానికి స్పందించిన కావూరి మారుతి మాట్లాడుతూ సింగరేణిలో పనిచేయడం తన జీవితంలో మరపురాని అనుభవమని అన్నారు. తన విధుల్లో అండగా నిలిచిన యాజమాన్యం, అధికారులు, సహోద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ రవికుమార్, ఏజీఎం ఐఈడీ జ్యోతి, ఏరియా ఇంజనీర్ పి.వి సాంబశివరావు, డీజీఎం ఎఫ్‌డఏ పి. రాజేశ్వర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టీయూసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి. మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుతో చరిత్ర మారుస్తాం

### డాక్టర్ భిక్షపతిని జనగామ తొలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన మల్లన్న



**స్టేషన్ ఘన్‌పూర్, జులై 31 ( జనం సాక్షి ) :**జనగామ జిల్లా కేంద్రంలోనీ జూబ్లీ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం,యూత్ ప్రెసిడెంట్ పిట్టల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించి న బీసీ బహుజన విద్యార్థి యువచైతన్య సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాజ్యాధి కార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , విద్యా వ్యాపారం చేస్తున్న రాజకీయ నాయకుల తీరుపై ఆయన మండిపడ్డారు.జనగామ నియోజ కవర్గంలో రాజకీయం విద్యా వ్యాపారవేత్తల చేతు ల్లో బందీ అయిందని మల్లన్న విమర్శించారు. ఒకవైపు అనురాగ్ యూనివర్సిటీ యజమాని పల్లా రాజేశ్వర్ రెడ్డి, మరోవైపు కొమ్మూరి ఇన్స్టి ట్యూట్ అధినేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విద్యను అమ్ముకుంటూ కోట్ల రూపాయలు గడిస్తున్నారని ధ్వజమెత్తారు.తెలంగాణ రాజ్యాధి కార పార్టీ తరపున జనగామ నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ భిక్షపతిని తీన్మార్ మల్లన్న అధికారికంగా ప్రకటించారు. 20 ఏళ్ల పాటు సైన్యంలో దేశానికి సేవ చేసి వచ్చిన ముదిరాజ్ బిడ్డ భిక్షపతిని గెలిపించుకోవాలని, అప్పుడే జనగామలో పేద బిడ్డలకు ఉచిత విద్య, మెరుగైన భవిష్యత్తు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఉచిత విద్యే లక్ష్యం,కత్తెర గుర్తుతో చరిత్ర మారుద్దామని,మన తలరాతలు మారాలం టే 'కత్తెర' గుర్తుపై ఓటు వేసి రాజ్యాధికారం సాధిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు ,నాయకులకు, కార్యకర్తల కు, అభిమానులకు డాక్టర్ భిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు.

## రైస్ మిల్లులలో భారీ కుంభకోణం

### వెలుగులోకి తెచ్చిన విజిలెన్స్ అధికారులు



**శాయంపేట,జులై 31 (జనం సాక్షి)**హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్ల కానిపర్తి గ్రామంలో ఉన్న శ్రీ వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ లక్ష్మీనరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులలో భారీ కుంభకోణం జరిగినట్లు విజిలెన్స్ అధికారుల దాడులలో బట్టబయలు అయింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పరకాల ఏసీపీ సతీష్ బాబు ఆ మిల్లులను సందర్శించారు. సుమారుగా 9 కోట్ల ధాన్యం మాయమైనట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. గురువారం విజిలెన్స్ అధికారులు వారికి అందిన సమాచారం మేరకు ఆ మిల్లులను సందర్శించి పూర్తి వివరాలు సేకరించి సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ బాబు ఆ మిల్లులను సందర్శించి నివేదిక తయారు చేసినట్లు తెలుస్తోంది. కాగా ఇంత పెద్ద మొత్తంలో కుంభకోణం జరగడంతో స్థానిక రైతులు అధికారులు నివ్వెర పోయారు. గుట్టు చప్పుడు కాకుండా చేస్తున్న అక్రమ ధాన్యం విషయంలో విజిలెన్స్ అధికారులు దాడులు చేయడం చర్చనీయసంగా మారింది.

## రామన్నకుంట తాండలో

### రెసులబోడు తాండ రోడ్డుపై వరి నాట్లు

#### అధికారుల నిర్లక్ష్యంపై తాండ వాసుల వినూత్న నిరసన,



**నెక్కొండ జూలై 31 (జనం సాక్షి):**నెక్కొండ మండల పరిధిలోని రామన్నకుంట గ్రామంలోని రెసులబోడు తాండ వద్ద దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు మండల అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ తాండ వాసులు వినూత్నంగా నిరసన తెలిపారు.రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి వర్షపు నీటితో చెరువును తలపించే పరిస్థితి నెలకొనడంతో, అధికారులు స్పందించేలా రోడ్డుపైనే వరి నాట్లు వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.తమ సమస్యను ఎన్నిసార్లు ఎంపీడీఓ కార్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి కారణంగా విద్యార్థులు, రైతులు, వృద్ధులు, అత్యవసర సేవలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు స్పందించి రామన్నకుంట తాండ గ్రామం లోని రెసులబోడు తాండ రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని తాండ వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పదవీ విరమణ చేసిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్

### ఘనంగా సత్కరించిన. ఎల్ఐసి ఏజెంట్స్



**నర్సంపేట జూలై 31 (జనం సాక్షి)**నర్సంపేట పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ లో ఈవోగా పనిచేస్తున్న బానోతు రాములు. 40 సంవత్సరాలు సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న యూనియన్ నాయకులు. ఘనంగా సత్కరించి వచ్చినారు వారి కుటుంబ సభ్యులను ఉద్దేశిస్తూ ఎల్ఐసి సిబ్బంది. యూనియన్ నాయకులు కుటుంబ సభ్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు , ఇకపై కుటుంబ సభ్యులతో సమయాన్ని వెచ్చిస్తూ, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండాలని వారు అన్నారుఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్ వి గోపి కిషోర్. సాయి కుమార్. బిక్షపతి. శ్యామ్. చక్రవర్తి. రవీందర్. కుమారస్వామి. రమేష్. వెంకన్న. టి కుమారు, ఇతర పాల్గొన్నారు.

# 1950కు సందేశం పంపి ఓటు వివరాలు తెలుసుకోండి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(జనంసాక్షి):** ఓటు హక్కు నమోదు వివరాలను 1950 నంబర్ కు సందేశం పంపడం ద్వారా తెలుసుకోవడం ఇప్పుడు చాలా సులభమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ ఆగస్టు 3వ తేదీతో ముగియనుందని, ఇంకా మూడు రోజులే వ్యవధి ఉన్నందున ప్రతి ఓటరు తమ ఎన్నికల గుర్తింపు కార్డు సంఖ్యను టైప్ చేసి 1950 నంబర్‌కు సందేశం పంపడం ద్వారా తమ ఓటు వివరాలను మొబైల్ ఫోన్‌కు సందేశం రూపంలో పొందవచ్చని వివరించారు. ఈ సౌకర్యాన్ని అందరూ వినియోగించుకుని తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలని, అవసరమైతే సవరణలు, నమోదు ప్రక్రియలను సమయానికి పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ఓటు హక్కు విలువను గుర్తించి తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.





## స్టేషన్ ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా తుమ్మనపల్లి రవి కిరణ్

**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 31 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్‌పూర్ 2026-27 సంవత్సరం లయన్స్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా తుమ్మనపల్లి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా పులి వినయ్ కుమార్, కోశాధికారిగా కందగట్ల శ్రీకాంత్ ను ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవా రం సాయంత్రం లయన్స్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా తుమ్మనపల్లి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా పులి వినయ్ కుమార్, కోశాధికారిగా కందగట్ల శ్రీకాంత్ తో ప్రమాణ స్వీకా రం చేయించారు లయన్స్ క్లబ్ 9వ ఇన్స్టాలేషన్, మీద చాటర్ నైట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

**సర్పంచ్ నాంపెల్లి వీరేశం**



**టేకుమట్ల జులై 31 (జనంసాక్షి) :** వన మహోత్సవంలో భాగంగా రామకృష్ణాపూర్ వి గ్రామంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి వీరేశం ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటించే కార్యక్రమాన్ని మొక్కలు నాటి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు పెంచడం ద్వారా ఆక్సిజన్ అందించి మానవుడి యొక్క ఆయుష్షు పెంచే విధంగా తోడ్పడతాయని, అనేక పశుపక్షాదులకు, మానవాళికి జీవనాధారమైన చెట్ల పెంపకం ప్రకృతి ప్రసాదించిన వరమని , చెట్లు పెంచడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కన్నూరి స్వరూప సారయ్య, వార్డ్ మెంబర్లు కుమ్మరి రవి, ఆకునూరి జగన్, పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

**జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని**




**ములుగు ప్రతినిధి, జూలై 31(జనంసాక్షి) :** రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో రాబోయే వర్షాల వల్ల దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు, సెప్టెంబర్ మరియు అక్టోబర్ 2026 ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఆగస్టు నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని, జులై చివరి వారంలోనే వర్షాల వల్ల రాబోయే రోజుల్లో వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ములుగు జిల్లాలో దాదాపు 1 లక్ష 3 వేలకి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,514 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదని, తగు ఏర్పాట్లు చేసినామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని తెలియపరిచినారు. ఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, దీనికి తోడు సర్వర్ సమస్యలు రాకుండా తగు చర్య లు తీసుకుంటున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలిపారు.

# డివిజనల్ పరిపాలన అధికారి సేవలు చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు ప్రతినిధి, జులై 31(జనంసాక్షి) :** డివిజనల్ పరిపాలన అధికారిగా అల్లోజు రమాదేవి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన అధికారులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. విధి నిర్వహణలో ఎదురైన సవాళ్లను అధికారుల మార్గదర్శకత్వం, సహచర ఉద్యోగుల సహకారంతో అధిగమించగలిగానని తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అల్లోజు రమాదేవిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఏవో అల్లం రాజ్ కుమార్, మహేష్ బాబు,వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 24 న ఏటూరునాగారం ఐటిడిఏ ముట్టడికి తుడుందెబ్బ సిద్ధం

**ఏటూరునాగారం, జులై 31(జనంసాక్షి) :** గిరిజన భవన్ లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సమావేశం ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డా మైపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు, రాష్ట్ర కార్యదర్శి కుడిమేత సమ్మయ్య, కోరగట్ల లక్ష్మన్ రావు, ఏ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నిబేల్లి గణేష్, అధివాసీ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వటం సుభద్ర లు హాజరయ్యారు. అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం లో ఆదివాసీల మనుగడ దిన దిన గండంగా మారింది అని 1976 లో అక్రమంగా ఎస్టీ జాబితాలోకి వచ్చిన లంబాడీలు 50 ఏళ్లుగా ఆదివాసీలను దోచుకుంటున్నారని విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో తీవ్ర అన్యాయం చేస్తున్నారని పోరాడిన పలితం లేదు అన్నారు. లంబాడీ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ వేయాలని పోడు భూములకు పట్టాలివ్వాలని అటవీ శాఖ దాడులు ఆదివాసీలపై నిలిపి వేయాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఐటిడిఏ లను రాష్ట్ర ప్రభుత్వం ఎడ్ల కొట్టాలుగా మార్చాయి అని, సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ జీవో 57 ద్వార పరిలనా నడవటం లేదు అన్నారు. ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను ఏజెన్సీ సర్టిఫికెట్ ద్వార భర్తీ చేయాలని రిక్రూట్మెంట్ అథారిటీ ఐటిడిఏ కి ఉన్న నేడు నూతన జోనల్ విధానం పేరిట 29 శాఖలకు సంబంధించిన ఏజెన్సీ ఉద్యోగాలను జనరల్ రూల్ అఫ్ రిజర్వేషన్ లో భర్తీ చేయటం లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అన్నారు. జీవో 3 ని సుప్రీం కోర్ట్ కొట్టివేసింది అని సాకుతో నేడు అన్ని జివో లను కాలరాస్తుంది ప్రభుత్వం అన్నారు. వడ్డీ వ్యాపారాలు ఆదివాసీల నడ్డి విరిచాయని వెంటనే వడ్డీ వ్యాపారస్థులను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. 1/70 చట్టం విషయం లో బడా గిరిజ నేతరులు కుట్రలు చేస్తున్నాయని, సుప్రీం కోర్టులో కేసులు వేసి ఏజెన్సీ నీ కాలరయలని చూస్తున్నారని, కుట్రలను తిప్పి కొడతాం అన్నారు.

## పోక్సో కేసులో నిందితుని అరెస్టు

**పెద్దవంగర జులై 31(జనం సాక్షి) :** పోక్సో కేసులో నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపారు శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఓ బాలిక కడుపు నొప్పి వస్తుందన్న క్రమంలో కుటుంబ సభ్యులు తొర్రూర్ లోని ప్రైవేటు హాస్పిటల్‌లో అడ్మిట్ కాగా అందులో డాక్టరు ఆమెను పరిశీలించి ప్రెగ్నెంట్‌గా కన్ఫామ్ చేసి, కడుపులో ఉన్న 32 వారాల పిండం చనిపోయినా అని నిర్ధారించి, చికిత్స నిమిత్తం మహబూబాద్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ డాక్టర్లు చికిత్స అందించి కడుపులోని చనిపోయిన పిండాన్ని తొలగించారు. బాధితురాలు తల్లి ఫిర్యాదు పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదు చేసి, చిట్యాల గ్రామానికి చెందిన నిందితుడి ఈదుల యశ్వంత్‌ను తొరూరు సిఐ టి.గణేష్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచి రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

## భారీ వర్షాల వల్ల ఆస్తి ప్రాణనష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి

కుంటలు నిండాయని తెలిపారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులు వేగంగా చేపడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా తాగునీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి విధానాలు పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తోందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గతంలో జిల్లాలో 38 శాతం వర్షపాతం లోటు ఉండగా ప్రస్తుతం అది 6 శాతానికి తగ్గిందని తెలిపారు. జిల్లాలోని 21 మండలాల్లో 17 మండలాలు సాధారణ వర్షపాతం స్థితికి చేరుకున్నాయని పేర్కొన్నారు. గతంలో నీటి ఎద్దడి మండలాలుగా ఉన్న ఇంద్రవెల్లి, భోరజ్, సిరికొండ, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాలు ప్రస్తుతం సాధారణ పరిస్థితికి చేరుకున్నాయని వివరించారు. ఈ ఏడాది జిల్లాలో 5,93,670 ఎకరాల్లో పంటల సాగు నమోదైందని, అందులో 4,37,698 ఎకరాల్లో పత్తి సాగు జరిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే కంది సాగు 44 వేల ఎకరాల నుంచి 56,751 ఎకరాలకు పెరిగిందని తెలిపారు. సాత్నాల, మత్తడి వాగు ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు వ్యవసాయంతో పాటు తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, ఆదిలాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజేశ్వర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడి పదవి విరమణ



**ధర్మసాగర్ జూలై 31 (జనం సాక్షి) :** నలభై ఏళ్ల విద్యా సేవలకు ఘన వీడ్కోలు తాటికాయల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ వేలాది మంది చిన్నారులకు అక్షరజ్ఞానంతో పాటు విలువలను అందించిన తాటికాయల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొద్దిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా గ్రామం భావోద్వేగ వాతావరణంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికింది సుదీర్ఘ ఉపాధ్యాయ సేవలకు గుర్తింపుగా నిర్వహించిన పదవీ విరమణ సన్మానోత్సవం ఆప్యాయత అభిమానాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ధర్మసాగర్ ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని ఒక బాధ్యతగా కాకుండా సమాజ నిర్మాణానికి పవిత్రమైన సేవగా భావించి పనిచేసిన వ్యక్తి వెంకటేశ్వర్ రెడ్డి అని అన్నారు మాజీ ఎంఈఓ రాంధాన్, స్థానిక సర్పంచ్ ననుబాల సోమక్క చంద్రమౌళి, మాజీ సర్పంచ్ పెసరు రమేష్, ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణ తాటికాయల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు పీఆర్టీయూ నాయకులు వివిధ మండలాల ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.